## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వారా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:295 | బుధవారం మే 27, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## గోదావరిలోకి పరిశ్రమ వ్యర్థాలు.. డిప్యూటీ సీఎం పవన్ ఆగ్రహం

### పర్యటనలో మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

- గోదావరిలో పరిశ్రమ వ్యర్థాలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆగ్రహం
- వెంకటనగరం వద్ద ఆంధ్రాపేపర్ మిల్స్ ప్రాంతాన్ని పరిశీలించిన పవన్
- గోదావరిలోకి నేరుగా కలుస్తున్న కాలుష్య వ్యర్థాలు గుర్తింపు
- కలుషిత నీటి నమూనాలు సేకరించి పరీక్షలకు ఆదేశం
- వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచన
- గోదావరి కాలుష్య నివారణకు టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు ప్రకటన



రాజమహేంద్రవరం: పవిత్ర గోదావరిలో కాలుష్య నివారణకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రంగంలోకి దిగారు. తూర్పుగోదావరి జిల్లాలో రెండో రోజు పర్యటనలో భాగంగా వెంకటనగరం వద్ద ఆంధ్రాపేపర్ మిల్స్ కాలుష్య వ్యర్థాలు గోదావరిలో కలిసే ప్రాంతాన్ని పరిశీలించారు. పరిశ్రమ వ్యర్థాలు నేరుగా గోదావరిలో కలుస్తుండటంపై డిప్యూటీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. కలుషిత నీటి నమూనాలను సేకరించి పరీక్షలకు పంపాలని అధికారులను ఆదేశించారు. వెంటనే నివారణ చర్యలు తీసుకోవాలని, ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. గోదావరి కాలుష్య నివారణకు టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నట్టు పవన్ ఇప్పటికే ప్రకటించారు. డిప్యూటీ సీఎం వెంట మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్, స్థానిక ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తదితరులు ఉన్నారు.పేజి 2లో ▶

## దేశంలోకి చొరబాట్లు..

### అక్రమ వలసదారులపై ఉన్నతస్థాయి కమిటీ



అక్రమ వలసలు, ఇతర కారణాల వల్ల దేశంలో చోటుచేసుకుంటున్న అసహజ జనాభా మార్పుల ను నియంత్రించేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటోంది. దీనిపై దర్యాప్తు జరిపేందుకు ఓ ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. గతంలో ప్రధాని మోదీ ప్రకటన ఆధారంగా రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో దీనిని ఏర్పాటు చేశామన్నారు. పేజి 2లో ▶

- అక్రమ వలసలు, చొరబాట్లపై కేంద్రం కీలక చర్యలు
- జనాభా మార్పులపై ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు
- రిటైర్డ్ జడ్జి జస్టిస్ ప్రకాష్ నావోలేకర్‌కు కమిటీ బాధ్యతలు
- సభ్యులుగా దుర్గా శంకర్ మిశ్రా, బాలాజీ శ్రీవాస్తవ, డా. షమికా రవి
- దేశ భద్రత, సార్వభౌమత్వానికి జనాభా మార్పులు సవాల్: అమిత్ షా
- మత, సామాజిక వర్గాల జనాభా మార్పులపై సమగ్ర అధ్యయనం
- అక్రమ చొరబాట్ల నివారణలో రాష్ట్రాలు సహకరించాలని కేంద్రం పిలుపు

## జగన్ కుటుంబ రాజకీయాలన్నీ రక్త మాంసాలతో నిండినవే: ఎమ్మెల్సీ భూమిరెడ్డి



అమరావతి: జగన్ కుటుంబ రాజకీయాలన్నీ రక్త మాంసాలతో నిండినవేనని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ధ్వజమెత్తారు. మంగళగిరిలోని తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్రిటీష్ వాళ్లకు సాయం చేసిన చరిత్ర వైఎస్ కుటుంబానిదని దుయ్యబట్టారు. స్వాతంత్ర్య ఉద్యమం సమయంలో బ్రిటీష్ వాళ్లకు జగన్ కుటుంబం ఆహారం సరఫరా చేసిందని తెలిపారు. బ్రిటీష్ వాళ్ల మన్ననల కోసం దేశ స్వాతంత్ర్యానికి వ్యతిరేకంగా పనిచేశారని రాంగోపాల్ రెడ్డి ఆరోపించారు. రాజారెడ్డి బ్రిటీష్ సైన్యంలో చేరి వారి కోసం పనిచేయలేదని చెప్పే ధైర్యం జగన్‌కు ఉందా అని ప్రశ్నించారు. మంగపేట ముగ్గురాయి గనుల కోసం వెంకటనరసయ్యను జగన్ కుటుంబం హత్య చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చే వరకూ రాజారెడ్డి దేశాలు పట్టుకుని తప్పించుకుని తిరిగాడని మండిపడ్డారు. హత్య చేయించటంతో పాటు చేసిన వారికి సుపారీ చెల్లించకుండా మోసం చేసిన చరిత్ర వైఎస్‌దని భూమిరెడ్డి ఆక్షేపించారు. ఇంత ఘన చరిత్ర కుటుంబ నేపథ్యం ఉన్న జగన్.. శాంతి కాముకుడిగా మాట్లాడటం విడ్డూరమని ఎద్దేవా చేశారు.

## ఇంటింటి సర్వేతో 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా'



**సర్వే పూర్తయిన ఇళ్లకు ప్రత్యేక లోగో స్టిక్కర్లు**
**భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం**

రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా ప్రణాళిక కార్యక్రమం విజయవంతం కావడంతో, దాని ముగింపు వేడుకలను పురస్కరించుకుని జూన్ 2 నుండి 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాలను అత్యంత ఘనంగా నిర్వహించాలని కెబినెట్ సబ్ కమిటి అధికారులను ఆదేశించింది. మంగళవారం సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటి సమావేశం జరిగింది. ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం లో మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలు పాల్గొన్నారు. గ్రామ సభ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో ఇప్పటివరకు నిర్వహించిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాల ప్రగతిని సమీక్షించిన కేబినెట్ సబ్ కమిటి రాబోయే రోజుల్లో ప్రజా భాగస్వామ్యంతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించింది. ఇందులో భాగంగా జూన్ 2 నుండి 12 వరకు నిర్వాహించాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ముఖ్యంగా 'పర్యావరణ వారోత్సవం', రోడ్డు భద్రత, మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచారం, మహిళా-శిశు రక్షణ, గృహ నిర్మాణం, పర్యాటక ప్రోత్సాహం, పట్టణాభివృద్ధి, పునర్వినియోగ శక్తి (గ్రీన్ ఎనర్జీ) ప్రాజెక్టుల అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను నిర్వహించాలని నిర్దేశర చేశారు. ఎక్కడా ఎలాంటి లోపాలు లేకుండా, అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని మంత్రులు స్పష్టం చేశారు. 2లో

## మహిళల భద్రత, గౌరవానికి ప్రాధాన్యం

- సంపద సృష్టించే శక్తిగా మహిళలకు ప్రోత్సాహం
- సఖి నివాస్ వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ప్రారంభించిన సీతక్క


2లో


2లో

## రూ.వెయ్యి కోట్ల స్కామ్..

### ప్రభుత్వ భూములు ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టారు: హరీశ్‌రావు



- రూ.వెయ్యి కోట్ల భూ స్కామ్ జరిగిందని హరీశ్‌రావు ఆరోపణ
- పెద్దషాపూర్‌లో 170 ఎకరాల ప్రభుత్వ భూమి ప్రైవేటుకు కట్టబెట్టారన్న విమర్శ
- ఆర్డీవో నివేదికకు విరుద్ధంగా తహసీల్దార్ పట్టా భూమిగా నమోదు చేశారన్న ఆరోపణ
- తహసీల్దార్‌ను బదిలీ చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు
- భూభారతిలో రాత్రికి రాత్రే ఎంట్రీలు చేశారని ఆరోపణ

మిగతాది 2లో

## నరహరి లొంగుబాటు..

### మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ: డీజీపీ సీవీ ఆనంద్



మిగతాది 2లో

## శిరాజ్‌సింగ్ అప్నాపన్ పుస్తకావిష్కరణ

**ఆవిష్కరించిన మాజీ ప్రధాని దేవేగౌడ**
**వెంకయ్య తదితర ప్రముఖుల హాజరు**



మిగతాది 2లో

# భారీ గాలివానలకు కూలిన గిరిజనుని ఇల్లు

**జనసముద్రం న్యూస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కండ్లే శ్రావణ్ కుమార్**



మే 26 మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని మల్యాల గ్రామపంచాయతీ అల్లి నగర్ గ్రామంలో ఓ నిరుపేద కుటుంబానికి చెందిన గిరిజను ఇల్లు ఈరోజు కురిసిన భారీ విదురుగాలులతో వచ్చిన వర్షానికి అకస్పత్తుగా ఒక్కసారి పైకప్పులేసి రేకుల షెడ్డు నేలమయమైంది అదే సమయంలో ఇంట్ల ఎవరూ లేకపోవడంతో ప్రాణాలతో జరగలేదని కుటుంబ సభ్యులు తెలిపారు ఈ యొక్క నిరుపేద కుటుంబానికి జన్నారం మండల తాసిల్దార్ వెంటనే పంచనామా చేసి నష్టపోయిన కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లతో పాటు నష్టపరిహారం ఇప్పించాలని ఆ పేద కుటుంబం ప్రభుత్వాన్ని వేడుకుంటుంది అంతేకాకుండా ఆ గ్రామానికి వెళ్లే రహదారిలో సుమారుగా 6 నుండి 8 కరెంటు స్తంభాలు నేలకొరిగి కరెంటు అంతరాయం నిలిచిపోయింది తక్షణమే కరెంటు అధికారులు కూడా స్పందించి కరెంటు స్తంభాలు అనేసి గ్రామానికి కరెంటు వచ్చేలా చూడాలని అల్లినగరం గ్రామ ప్రజలు కోరారు

# బడిబాటను విజయవంతం చేయండి,

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 26, 2026: మంచిర్యాల**



జిల్లాలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో మంచిర్యాల జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య తో కలిసి అధికారులతో బడిబాట కార్యక్రమం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థ) పి. చంద్రయ్య, మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో అదనముగా 10 శాతం అడ్మిషన్లు పెంచేందుకు, వివిధ శాఖల జిల్లా అధికారులు బడిబాట కార్యక్రమంలో సహకరించాలని, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, మండల స్థాయిలో సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, స్వయం సహాయ గ్రూపులు, యూత్ సంఘాలు, పూర్వ విద్యార్థుల సహకారంతో కృషి చేయాలని సూచించారు. జిల్లాలో జీరో ఎన్రోల్మెంట్ స్కూల్స్ 34 ఉన్నాయని, వీలైనంత వరకు పున ప్రారంభించాలని తెలిపారు. గత సంవత్సరం జిల్లాలో అడ్మిషన్స్ నాలుగు శాతం పెరిగాయని ఈ సంవత్సరం 10 శాతం పెంచేందుకు అందరు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, మరుగుదొడ్లు లేని పాఠశాలలను గుర్తించి తక్షణమే ఏర్పాటుకు కావలసిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో 44 ప్రీ ప్రైమరీ పాఠశాలలు నడుస్తున్నాయని, వీటికి అదనంగా మరో 81 ప్రీ ప్రైమరీ పాఠశాలలు వచ్చే సంవత్సరం ప్రారంభం అవుతాయని తెలిపారు. పాఠశాల సౌకర్యాలను, 10వ తరగతిలో, ఇంటర్మీడియట్ లో విద్యార్థులు సాధించిన విజయాలను తల్లిదండ్రులకు తెలియజేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును గణనీయంగా పెంచేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా సంక్షేమ అధికారి రచి?ఫ్ ఖాన్, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి రాజేశ్వరి, షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ అధికారి దుర్గాప్రసాద్, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ లు ముత్యబోయిన భరత్, జంబోజు సత్తయ్య, కే. విజయలక్ష్మి, కుమ్మరి కృష్ణమూర్తి, అడిచర్ల రాజకుమార్, మండల విద్యాధికారులు పాల్గొన్నారు

# పెండింగ్ కేసులను వేగవంతంగా పరిష్కరించాలి

**ఎస్పీ శ్రీనివాసరావు**

**జన సముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, మే26, మెదక్ జిల్లా**




పెండింగ్ లో ఉన్న కేసులనలను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు సూచించారు. మంగళవారం చిన్న శంకరంపేట పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించి సూచనలు చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిత్యం నిర్వహించాలన్నారు.
విధుల్లో క్రమశిక్షణతో వ్యవహరించాలనిఅన్నారు . కేసుల దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు . శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రామాయంపేట సిఐ సైదా, సందీప్ రెడ్డి, ఎస్సై శివానందం, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# మహిళల భద్రత, గౌరవానికి ప్రాధాన్యం

మొదటిపేజీ తరువాయి

మహిళల భద్రత, వారి గౌరవానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క చెప్పారు. మహిళల ఉన్నతే తెలంగాణ ప్రగతి అని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణ పరిమితి పెంచుతున్నట్లు మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళలను సంపద సృష్టించే శక్తిగా తీర్చిదిద్దుతున్నామని వ్యాఖ్యానించారు. మహిళల ఆదాయం పెరిగితే కుటుంబం బలపడుతుందని పేర్కొన్నారు. మంగళవారం బంజారాహిల్స్‌లో సఖి నివాస్ వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క హాజరై మాట్లాడారు. జూన్ 5వ తేదీన మహిళలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆర్టీసీ బస్సులు అందజేస్తారని తెలిపారు. మహిళా సంఘాల సోలార్ ప్లాంట్లను బుధవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మధిరలో ప్రారంభిస్తారని పేర్కొన్నారు. వర్కింగ్ ఉమెన్స్ భద్రత తమ ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. గ్రామీణ మహిళలకు హైదరాబాద్‌లో సురక్షిత వసతి కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. సఖి నివాస్‌లో 150 మంది మహిళలకు వసతి సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు. చిన్నపిల్లలతో వచ్చే తల్లులకు ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధి మహిళల పురోగతితోనే ముడిపడి ఉందని నమ్మిన ప్రభుత్వం తమదని స్పష్టం చేశారు. మహిళలు కేవలం చిన్న చిన్న వ్యాపారాలకే పరిమితం కాకుండా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారని గుర్తు చేశారు. ఇందుకోసం మండలాల్లో రైస్ మిల్లులు, గోడౌన్లు, ప్లాస్టిక్ పార్కులు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం 100 ఎకరాల వరకు ప్రభుత్వ భూములను కేటాయించడానికి సిద్ధంగా ఉందన్నారు. కార్పొరేట్ మార్కెట్ రంగంలోకి మహిళలను తీసుకెళ్లేందుకు 'మహిళా శక్తి సూపర్ బాజార్ల'ను ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు.

# వెలుగుమట్ల భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి: కవిత

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కోరినట్లు తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత తెలిపారు. లోక్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసిన అనంతరం మీడియాతో ఆమె మాట్లాడారు. వెలుగుమట్లతో పాటు వికారాబాద్ జిల్లా కడ్లాపూర్, ట్రిపుల్ ఆర్ బాధితులతో కలిసి గవర్నర్‌ను కలిశామని చెప్పారు.
వెలుగుమట్లలో ఇళ్లు కోల్పోయిన బాధితులందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని కోరామన్నారు. కడ్లాపూర్‌లో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు జారీ చేసిన భూసేకరణ నోటీసులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్పు తదితర సమస్యలపై బాధితులతో కలిసి గవర్నర్‌కు వినతిపత్రం అందజేశామన్నారు. న్యాయం జరగకపోతే మళ్లీ పోరాట బాట పడతామని కవిత చెప్పారు.

# కర్ణాటక సీఎం మార్పు వార్తలు.. కాంగ్రెస్ క్లారిటీ



కర్ణాటక లో ముఖ్యమంత్రి మార్పుపై వస్తున్న వార్తలను కాంగ్రెస్ అధిష్ఠానం ఖండించింది. అవన్నీ ఊహాగానాలేనని తెలిపింది. దిల్లీలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లతో పార్టీ అధిష్ఠానం మంతనాలు నిర్వహించింది. అనంతరం కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ.. రాజ్యసభ ఎన్నికలపైనే తమ చర్చ సాగిందని, మరే విషయాన్ని చర్చించలేదని అన్నారు. నాయకత్వ మార్పుపై తప్పుడు వార్తలు, ఊహాగానాలు ప్రచారం చేయొద్దని సూచించారు. అయితే పార్టీ మీటింగ్‌లో సీఎం పదవి నుంచి తప్పుకోవాలని కాంగ్రెస్ పెద్దలు సిద్ధరామయ్య కు సూచించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. రాజ్యసభ ద్వారా జాతీయ రాజకీయాల్లోకి వస్తే.. దిల్లీలో మరింత పెద్ద స్థానం ఇస్తామని పేర్కొన్నట్లు తెలిపాయి. ఇతర విషయాలు, పార్టీ సమస్యలు తాము చూసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. త్వరలో రాజ్యసభలో మల్లికార్జున ఖర్గే సభ్యత్వం ముగియనుండడంతో ఆయన స్థానంలో సిద్ధును రాజ్యసభకు పంపే అవకాశం ఉందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. అయితే ఈ విషయంపై సిద్ధరామయ్య తన నిర్ణయాన్ని ఇంకా వెలువరించలేదని పేర్కొన్నాయి.

# టేకాఫ్ వేళ విమానంలో పొగలు.. ప్రయాణికుల బెంబేలు!

బెంగళూరు విమానాశ్రయంలో ఇండిగో విమానంలో పొగలు వచ్చిన ఘటన ప్రయాణికుల్లో భయాందోళన రేకెత్తించింది. మంగళవారం సాయంత్రం బెంగళూరు నుంచి చెన్నైకి వెళ్లేందుకు టేకాఫ్ కోసం సిద్ధమవుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. దీంతో విమానాన్ని నిలిపివేసి.. అందులోని 230 మంది ప్రయాణికులను అత్యవసర ద్వారాల గుండా సురక్షితంగా కిందికి దించేశారు. ఈ ఘటనకు దారితీసిన కారణాలు తెలియాల్సి ఉంది.
ఈ పరిణామంపై ఇండిగో స్పందించింది. పొగను గుర్తించిన వెంటనే ప్రయాణికుల భద్రత దృష్ట్యా వారందర్నీ ఖాళీ చేయించామని తెలిపింది. ప్రయాణికులు, సిబ్బంది క్షేమంగా ఉన్నారని, వారిని టెర్మినల్‌కు తరలించామని పేర్కొంది. అనంతరం ప్రత్యామ్నాయ విమానం ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది.

# మోక్షిత్ పుట్టినరోజు సందర్భంగా అద్భుత అన్నదానం

**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ మే 26 రైల్వే కోడూరు నియోజకవర్గం న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు**



ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా తిరుపతి మండలం నల్లమాను కాలువ హరిజనవాడ వాస్తవ్యులు కల్లూరు గంగాదేవి కల్లూరు గురుమూర్తి దంపతుల ముద్దుల కుమారుడు కల్లూరు మోక్షిత్ పుట్టినరోజు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండలం పెద్ద ఊరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం నందు 26- 05- 2026 న ప్రత్యేక అద్భుత అన్నదానం జరిపించి అందరి ఆకలి తీర్చి గొప్ప మానవత్వం చాటుకున్నారు సమాజంలో ప్రతి ఒక్కరూ పిల్లల పుట్టినరోజులకు పెద్దల పెళ్లి రోజులకు మరి ఏ ఇతర శుభకార్యాలకు అయినా అన్నదానం జరిపించదలచిన వారు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు 970 3105755, 9030068619, 9440883354, 8919311024, 8501005384.

# శిరాజ్‌సింగ్ అప్నాపన్ పుస్తకావిష్కరణ

మొదటిపేజీ తరువాయి

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రచించిన 'అప్నాపన్: మై ఎక్స్‌పీరియన్స్ విత్ నరేంద్ర మోదీ' పుస్తకావిష్కరణ కార్యక్రమం దేశ రాజధాని ఢిల్లీలో ఘనంగా జరిగింది. అప్నాపన్ పుస్తకాన్ని మాజీ ప్రధాని హెచ్.డి.దేవెగౌడ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశానికి అప్నాపన్ పుస్తకాన్ని శివరాజ్ సింగ్ అంకితం చేశారు. దేశాభివృద్ధికి నరేంద్ర మోదీ చేస్తున్న కృషి, ఆయనతో తన అనుభవాలను ఈ పుస్తకంలో కేంద్ర మంత్రి పొందుపరిచారు. పుస్తకావిష్కరణ అనంతరం మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'రైతు కుటుంబం నుంచి శివరాజ్ సింగ్ చౌహాన్ వచ్చారు. 17 ఏళ్ల పాటు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. దేశంలో ప్రముఖ ముఖ్యమంత్రిగా శివరాజ్ సింగ్ పేరు తెచ్చుకున్నారు. ఉచిత పథకాలకు నేను వ్యతిరేకం. రాష్ట్రాలు తమ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోవాలి. ప్రజలకు విద్య, ఆరోగ్యం అందించాలి. మోదీ అంటే 'మేకింగ్ ఆఫ్ ఇండియా డెవలప్‌మెంట్' అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ మంత్రి నారా లోకేశ్, పలువురు టీడీపీ ఎంపీలు, ఎన్డీఏ నేతలు హాజరయ్యారు.

# దేశంలోకి చొరబాట్లు..

మొదటిపేజీ తరువాయి

జనాభా మార్పు సమస్య భారతదేశ సార్వభౌమత్వానికి, జాతీయ భద్రతకు, సామాజిక సమతుల్యతకు, ఆదివాసీ సమాజాల పరిరక్షణకు ఒక పెద్ద సవాలుగా మారిందని పేర్కొన్నారు.
కమిటీకి రిటైర్డ్ జడ్జి జస్టిస్ ప్రకాష్ ప్రభాకర్ నావోలేకర్ అధ్యక్షత వహిస్తారని.. మాజీ ఐఏఎస్ అధికారి దుర్గా శంకర్ మిశ్రా, మాజీ ఐపీఎస్ అధికారి బాలాజీ శ్రీవాస్తవ, ఆర్థికవేత్త డాక్టర్ షమికా రవి సభ్యులుగా ఉంటారని అమిత్‌షా తెలిపారు. దేశవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న జనాభా మార్పులపై సమగ్ర మూల్యాంకనం నిర్వహించడం.. మత, సామాజిక వర్గాల స్థాయుల్లో జనాభా మార్పుల సరళిని విశ్లేషించడం ఈ కమిటీ పని అని పేర్కొన్నారు. దేశంలో మారుతున్న జనాభా తీరుపై కేంద్రమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. చొరబాట్లను అడ్డుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రానికి సహకరించాలని పిలుపునిచ్చారు.

# రూ.వెయ్యి కోట్ల స్కామ్..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: రూ.వెయ్యి కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేశారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. శంషాబాద్ మండలం పెద్దషాపూర్‌లో 170 ఎకరాల భూమి ప్రభుత్వానికి చెందినదని ఆర్డీవో పేర్కొన్న నాలుగు రోజుల వ్యవధిలో అక్కడి తహసీల్దార్ పట్టా భూమిగా ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. రూ.వెయ్యి కోట్ల స్కామ్ జరిగితే.. తహసీల్దార్‌ను బదిలీ చేసి చేతులు దులిపేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, నేతలు ఎల్.రమణ, ముఠా గోపాల్‌తో కలిసి హరీశ్‌రావు మీడియా సమావేశం నిర్వహించారు.
అంత ధైర్యం తహసీల్దార్‌కు ఎక్కడిది?
"పెద్దషాపూర్‌లో 170 ఎకరాలు ప్రభుత్వ భూమి అని ఆర్డీవో స్పష్టంగా హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. దానికి భిన్నంగా పట్టా భూమిగా పేర్కొంటూ రాత్రికి రాత్రే భూభారతిలో ప్రైవేటు భూమిగా చేర్చారు. ఆర్డీవో ఆదేశాలను ధిక్కరించి ఆర్డర్ ఇచ్చే ధైర్యం తహసీల్దార్‌కు ఎక్కడిది? ప్రైవేటు వ్యక్తులకు భూములను ధారాదత్తం చేస్తే ఆయన్ను కాపాడుతోంది ఎవరు? తహసీల్దార్‌పై గతంలో ఏసీబీ దాడులు జరిగినా చర్యలు తీసుకోలేదు. దీని వెనుక ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడైన వ్యక్తి ఉన్నారు.
భూభారతిలో ఎంట్రీ జరగాలంటే కలెక్టర్, సీసీఎల్ఏ అనుమతి ఉండాలి. దీని వెనుక ప్రభుత్వ పెద్దలు ఎవరున్నారు? ఉన్నతాధికారుల ప్రమేయం లేకుండా శంషాబాద్‌లో రూ.కోట్ల విలువైన 170 ఎకరాల భూమిని కట్టబెట్టే చేసే ధైర్యం తహసీల్దార్‌కు ఉంటుందా? ఈ వ్యవహారంపై సిట్, సీఐడీ విచారణ జరిపించాలి. తహసీల్దార్‌ను డిస్మిస్ చేయాలి. ఆ భూములను వెంటనే భూభారతిలో నిషేధిత జాబితాలో చేర్చాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# నరహరి లొంగుబాటు..

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ: డీజీపీ సీవీ ఆనంద్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు పసునూరి నరహరి.. తన భార్య దానమ్మతో కలిసి పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈమేరకు తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. పసునూరి నరహరిని మీడియా ఎదుట ప్రవేశపెట్టిన సందర్భంగా డీజీపీ మాట్లాడారు. నరహరి లొంగుబాటుతో మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలిందన్నారు.
"పసునూరి నరహరి స్వస్థలం హనుమకొండ జిల్లా సోమిడి. డిగ్రీ చదువుతున్న సమయంలో మావోయిస్టు ఉద్యమంలోకి వెళ్లిపోయారు. 1982లో అజ్ఞాత దళ సభ్యుడిగా చేరారు. 2017లో కేంద్ర కమిటీ సభ్యుడిగా పదోన్నతి పొందారు. తుపాకులు, మోర్టార్లు, రాకెట్లు, గ్రనేడ్ల తయారీలో ఆయన నిపుణుడు. సాంకేతిక, సంస్థాగత బాధ్యతలను ఏకకాలంలో నిర్వర్తిస్తూనే.. ఆయుధాల ఉత్పత్తి, మరమ్మతు, నిర్వహణకు సంబంధించి మావోయిస్టు కార్యకర్తలకు శిక్షణ ఇచ్చేవారు.
మావోయిస్టు కార్యకలాపాలను నిర్మూలించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయి. అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు లొంగిపోవాలి. తెలంగాణకు చెందిన ముగ్గురు నేతలు.. గణపతి, జాడే సుజాత, వార్త శేఖర్ మాత్రమే ఇంకా అజ్ఞాతంలో ఉన్నారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం సాయమందిస్తోంది" అని డీజీపీ తెలిపారు.

# ఇంటింటి సర్వేతో

## 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా'

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకం అమలుపై కేబినెట్ సబ్ కమిటీ సుదీర్ఘంగా చర్చించింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం వర్తింపజేయాల న్నదే ప్రభుత్వ సంకల్పమని మంత్రులు పునరుద్ఘాటించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇల్లు కవర్ అయ్యేలా సమగ్ర గృహ స్థాయి డేటా సేకరణ జరపాలి. ఒకవేళ ఎవరైనా మిగిలిపోతే వారి కోసం ప్రత్యేక శిబిరాలు (స్పెషల్ క్యాంపులు) ఏర్పాటు చేయాలి. పథకం ప్రయోజనాలు ప్రజల్లోకి తీసుకెళ్లేలా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఈ బీమా పథకానికి ఒక విశిష్టమైన 'లోగో'ను రూపకల్పన చేయనున్నారు. సర్వే పూర్తయిన ప్రతి ఇంటికి ఈ లోగోతో కూడిన స్టిక్కర్లను అతికించనున్నారు. మేరకు అన్ని శాఖలు తమ సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణ రావు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిజిపి సి.వి ఆనంద్, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేష్ రంజన్, వికాస్ రాజు, నవీన్ మిత్తల్, వాణి ప్రసాద్, దాన కిషోర్, ప్రిన్సిపల్ సెక్రటరీలు సందీప్ కుమార్ సుల్తానీయా, గౌరవ్ ఉప్పల్, తదితర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో రెండు పూటల ఫోటో క్యాప్చర్ విధానం తీసి వేయాలి

- అర్హత కలిగిన వారందరికీ ఉపాధి హామీ కొత్త జాబ్ కార్డులు ఇవ్వాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

బీబీనగర్:-ఉపాధి హామీలో రెండు పూటల ఫోటో క్యాప్చర్ విధానం రద్దు చేయాలినీ అర్హులైన వారందరికీ కొత్త జాబ్ కార్డులు ఇవ్వాలని భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 12 వేల రూపాయలు ఇవ్వాలనీ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బీబీనగర్ మండలంలోని జియాపల్లి గ్రామంలో



మంగళవారం రోజున ఉపాధి కూలీల పని ప్రదేశం దగ్గరికి వెళ్లి ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ రెండు పూటల ఫోటో విధానం రద్దు చేయాలని విబిజి రామ్ జి చట్టాన్ని ఎత్తివేసి పాత పద్ధతిలోనే ఉపాధి హామీ పనులు యధావిధిగా చేపట్టాలని డిమాండ్ చేశారు.ఉపాధి కూలీల హాజరు పడాలంటే ఉపాధి పని అయిపోయిన తర్వాత కూలీలు ఎక్కువసేపు పని ప్రదేశంలో నిరీక్షణ చెందాల్సి వస్తుందని వారు అన్నారు.కూలీల గౌరవాన్ని దెబ్బతీసే విధానం ఉంటుందని అన్నారు.టెక్నికల్ సమస్యలు ఉన్న చోట్ల ప్రత్యామ్నాయ హాజరు విధానం అమలు చేసి ఉపాధి కూలీలు కోరుతున్నారని వారన్నారు.అర్హత కలిగిన వారందరికీ కొత్తగా ఉపాధి జాబ్ కార్డులు అందజేసి ఆరు గ్యారంటీలు హామీ అమలు చేయాలని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని,వృద్ధాప్య పెన్షన్లు కొత్త వాళ్లకు ఇవ్వాలని పాత పింఛన్ల తో పాటు అర్హులైన వారందరికీ కొత్త పెన్షన్స్ మంజూరు చేయాలని కోరారు.భూమి లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 12 వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు.ఉపాధి కూలీలకు పారా గడ్డపార తట్ట మెడికల్ కిట్టు మంచినీటి సౌకర్యం ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు టెంటు సౌకర్యం ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు తోపాటు 200 రోజులు పని కల్పించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బండారు శ్రీరాములు,వరిగంటి సంధ్యమ్మ,బి. ధరావత్ సరోజ,వరిగంటి సద్గుణ,ధరావత్ కవిత,అజియ,వరిగంటి నిర్మల,సయ్యద్ షరీఫ్,వరిగంటి రజిత తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా పెన్షన్ లబ్ధిదారుల పరిమితిని 5 లక్షలకు పెంచాలి.

- పెన్షన్ దరఖాస్తుల గడువును జూలై 2 వరకు పొడిగించాలి.
- మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శేఖర్ డిమాండ్.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

భద్రాచలం, మే 26 : మాల మహానాడు ఆధ్వర్యంలో మంగళవారం భద్రాచలంలోని అంబేద్కర్ సెంటర్ లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పలు ప్రజా సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆసరా



పెన్షన్ లబ్ధిదారుల పరిమితిని ప్రస్తుతం ఇస్తామన్న కొత్త పెన్షన్లను 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు.అలాగే జూన్ 2వ తేదీతో ముగియనున్న పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ గడువును జూలై 2వ తేదీ వరకు పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆసరా పింఛన్లకు ఆదాయ ధ్రువీకరణ పత్రం తప్పనిసరి చేయడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్రస్తుతం నమోదవుతున్న 50 డిగ్రీల ఎండలను తట్టుకొని ప్రజలు మండల కార్యాలయాల చుట్టూ పడిగాపులు కాస్తూ ధ్రువీకరణ పత్రాల కోసం తిరుగుతున్నారని పేర్కొన్నారు. మరోవైపు జనాభా లెక్కల కార్యక్రమంలో సిబ్బంది బిజీగా ఉండటంతో కార్యాలయాల్లో అందుబాటులో లేక ప్రజలు మరింత ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా గడువు పొడవుంచి లబ్ధిదారులను ఐదు లక్షలకు పెంచి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో దేవరాజ్, రమేష్, శీను కుమార్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన అంశంపై అవగాహన సదస్సు

- చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేసి వారి భవిష్యత్తును నాశనం చేయరాదు
- బీబీనగర్ ఎస్సై రమేష్
- చిన్న వయస్సులో ఆడపిల్లకు త్వరగా పెళ్లి చేసి పంపే ఆలోచన తల్లిదండ్రులు మానుకోవాలి
- పిహెచ్సి డాక్టర్ పావని

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

బీబీనగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజా పాలన – ప్రగతి పథం'లో భాగంగా 'బాల్య వివాహాల నిర్మూలన'





అంశంపై అవగాహన సదస్సు జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు ఎవరికైనా వివాహం జరుగుతున్నట్లు తెలిస్తే వారు 1098కి కాల్ చేసి పిల్లల జీవితాలను కాపాడాలని,పిల్లలను బాగా చదివించి వారి కాళ్లపై వారు నిలబడేలా ప్రోత్సహించాలని తెలిపారు.ఎస్సై రమేష్ మాట్లాడుతూ ఈ రోజుల్లో పిల్లలు అన్ని రంగాల్లో ముందున్నారని,అలాంటి వారికి చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేసి వారి భవిష్యత్తును నాశనం చేయరాదని,వారు చదువుకోవడానికి ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయం చేస్తుందని తెలియజేశారు.పిహెచ్సి డాక్టర్ పావని మాట్లాడుతూ ఆడపిల్లను చిన్నచూపు చూసి వారు కుటుంబానికి భారమని భావించి,వారిని త్వరగా పెళ్లి చేసి పంపే ఆలోచనను తల్లిదండ్రులు మానుకోవాలని,వారికి చదువునిచ్చి,తల్లిదండ్రులు అన్ని సౌకర్యాలను అందించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆకుల రాజ్యలక్ష్మి రవీందర్,కాసుల వరలక్ష్మి మహేష్ గౌడ్,రోడ్ద యమునా,సోమ శివ కుమార్,నెల్లుట్ల శ్రీశైలం,పిట్టల శ్యామల శ్రీనివాస్ మరియు గ్రామ పురోహితులు,ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్,హబ్ టీమ్ మెంబర్ మరియు అంగన్‌వాడీ టీచర్లు,గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# మాచనపల్లిలో బాల్య వివాహాల నిరోధక అవగాహన సదస్సు: సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామస్థుల ప్రతిజ్ఞ

**షాబాద్ జనసముద్రం న్యూస్, మే 26, రంగారెడ్డి జిల్లా:**

బాల్య వివాహాలు లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని షాబాద్ మండలం మాచనపల్లి గ్రామపంచాయతీలో మంగళవారం భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ మరియు ఐ సి డి ఎస్ సఫర్ వైజర్ పారిజాత, ఆధ్వర్యంలో అన్ని అంగన్వాడీ కేంద్రాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. బాల్య వివాహాలు ఆడపిల్లల భవిష్యత్తును బుగ్గిపాలు చేస్తాయని, శారీరక, మానసిక ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం చూపుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. చట్టప్రకారం అమ్మాయికి 18 ఏళ్లు, అబ్బాయికి 21 ఏళ్లు నిండిన తర్వాతే వివాహాలు చేయాలని స్పష్టం చేశారు. గ్రామంలో







ఎక్కడైనా బాల్య వివాహాల ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ మరియు అంగన్వాడీ అధికారులు గ్రామ ప్రజలందరితో కలిసి బాల్య వివాహాల నిరోధానికి కట్టుబడి ఉంటామని ఈ క్రింది విధంగా ప్రతిజ్ఞ చేయించారు.

మేము బాల్య వివాహాలను ప్రోత్సహించము.

చట్టబద్ధ వివాహ వయస్సును తప్పనిసరిగా పాటిస్తాము.

పిల్లల విద్య, ఆరోగ్యం, భద్రత మరియు గౌరవాన్ని కాపాడుతాము.

బాల్య వివాహ సమాచారం

తెలిసిన వెంటనే (అధికారులకు) తెలియజేస్తాము.

బాల్య వివాహ రహిత గ్రామ నిర్మాణానికి కృషి చేస్తాము."

ఈ అవగాహన సదస్సులో అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మాచనపల్లిని బాల్య వివాహ రహిత గ్రామంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా అందరూ ముక్తకంఠంతో చాటారు.

చేవెళ్ల నియోజకవర్గం ప్రతినిధి, జనసముద్రం న్యూస్.

# తెలంగాణ గాన కోకిల బెల్లి లలిత విగ్రహ నిర్మాణ శంకుస్థాపన

- తెలంగాణ సాధనలో బెల్లి లలిత చేసిన సేవలు త్యాగాలు చిరస్మరణీయం
- బెల్లి లలిత పాటలు ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో పెంపొందించాయి
- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి పట్టణంలోని అమరవీరుల స్థూపం సమీపంలో నిర్వహించిన తెలంగాణ గాన కోకిల బెల్లి లలిత విగ్రహ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.కార్యక్రమానికి ముందు అమరవీరుల స్థూపం వద్ద అమరులకు పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం విగ్రహ నిర్మాణ పనులకు





శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో బెల్లి లలిత తన గానంతో ప్రజల్లో చైతన్యం నింపి ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు.ఆమె పాటలు ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో పెంపొందించాయని,తెలంగాణ సాధనలో ఆమె చేసిన సేవలు,త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.భావితరాలకు ఆమె సేవలను గుర్తుచేసే విధంగా ఈ విగ్రహ నిర్మాణ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ,మున్సిపల్ ఛైర్పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్,వైస్ ఛైర్పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు,భువనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్,కౌన్సిలర్లు,పట్టణ,మండల ప్రజాప్రతినిధులు,బెల్లి లలితక్క కుటుంబ సభ్యులు,విగ్రహ స్థాపక కమిటీ సభ్యులు,పార్టీ నాయకులు,కుల,ప్రజా సంఘాల నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

# చిన్నారి అన్విక వైద్య చికిత్సకు దాతల సహాయం కోరుతూ ...

**జన సముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, మే 26, మెదక్ జిల్లా**

చిన్న శంకరం పేట మండలం రామాయపల్లి గ్రామానికి చెందిన అనిల్ కుమార్ -- జిన్నా శ్రీలత దంపతుల రెండేళ్ల నాలుగు నెలల చిన్నారి జిన్నా అన్విక గత మూడు నెలలుగా తీవ్రమైన కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. చిన్నారిని హైదరాబాద్‌లోని చాజూశీశ్రీశ్రీశీ ఎశీంజూఞ్ఖుశ్రీం కు తీసుకెళ్లగా, వైద్యులు పూర్తి చికిత్స కోసం సుమారు రూ.30 లక్షలు ఖర్చవుతుందని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులు ్రాజజు ఎశీంజూఞ్ఖుశ్రీం ను సంప్రదించగా అక్కడ కూడా చికిత్స కోసం సుమారు రూ.25 లక్షలు అవసరమని వైద్యులు సూచించారు. రైతు కుటుంబానికి చెందిన చిన్నారి తల్లిదండ్రులు అంత భారీ మొత్తాన్ని భరించే స్థోమత లేక తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో వారు దాతల సహాయం కోసం సానిక్ష ఫౌండేషన్ అధ్యక్షులు డా. ధనవత్ శివను సంప్రదించారు. చిన్నారి ప్రాణాలను కాపాడేందుకు దాతలను సంప్రదిస్తూ సహాయం అందించేందుకు ఫౌండేషన్ తరపున ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.



సహాయం చేయాలనుకునే దాతలు పూర్తి వివరాల కోసం చిన్నారి తల్లి జిన్నా శ్రీలతను సంప్రదించగలరు.
సంప్రదించవలసిన నంబర్: 9542756084

# సమతుల్య ఆహారంతోనే మెరుగైన ఆరోగ్యం నక్కలపల్లి గ్రామ సర్పంచ్ మంగళారం యాదయ్య

**మొయినాబాద్ జనసముద్రం న్యూస్ మే 26 రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం ప్రతినిధి**

నక్కలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్ కాంతమ్మ ఆధ్వర్యంలో సమతుల్య ఆహారం, పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మంగళారం యాదయ్య ఉప సర్పంచ్ నిరంజన్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా మంచి ఆరోగ్యం సాధ్యమవుతుందని, పోషకాహార లోపం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులు పోషకాహారం తీసుకోవడం అత్యంత అవసరమని సూచించారు.

అలాగే బాల్య వివాహాలను నివారించాలని, చిన్న వయస్సులో పెళ్లిళ్లు జరగడం వల్ల బాలికల ఆరోగ్యంపై



తీవ్ర ప్రభావం పడుతుందని ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంగళారం యాదయ్య ఉప సర్పంచ్ గౌడ్ల నిరంజన్ గౌడ్, వార్డు సభ్యులు మానుక తేజ శ్రీ,మంగళారం రవీందర్ ,డ్వాక్రా సంఘాల ప్రతినిధులు, పద్మమ్మ, శిరీష, ఖాజాబీ ,నాయకులు భాను గౌడ్, నవీన్, శ్రీశైలం, సురేష్, సంపత్, ప్రశాంత్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వల్లభాపురం శ్రీ పశుపతినాథ్ దేవస్థానంలో వివాహ వార్షికోత్సవ ప్రత్యేక పూజలు





## వేద ఆశీర్వచనం అందించిన ఆలయ అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి

**ఎల్కతుర్తి మే 26జనసముద్రం**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కేంద్రంలోని ప్రముఖ పాత్రికేయుడు కందుకూరి మహేశ్వర చారి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు ఎల్కతుర్తి మండలంలోని వల్లభాపురం గ్రామంలో గల శ్రీ పశు పతినాథ్ దేవస్థానంలో ప్రముఖ పాత్రికేయుడు, ఎల్కతుర్తి మండల్ ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారి కందుకూరి మహేశ్వర చారి దంపతుల 16వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ పశుపతినాథ స్వామివారికి పంచామృత సహిత రుద్రాభిషేకం, సహస్ర నామార్చనలు, విశేష పూజలు ఘనంగా నిర్వహించినట్లు ఆలయ అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి తెలిపారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ, స్వామివారి కృపాకటాక్షాలతో కందుకూరి మహేశ్వర చారి దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని శ్రీ గౌరీ సమేత పశు పతినాథ స్వామివారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.పూజా కార్యక్రమాల్లో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

# సిపిఎం పార్టీ నుండి జి. కవితపై బహిష్కరణ వేటు..

## సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య.

**మహేశ్వరం, మే 26, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:**

సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు గుగులోతు కవితను పార్టీ నుండి బహిష్కరించడం జరిగిందని సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య తెలిపారు. మంగళవారం ఇబ్రహీంపట్నంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో కవితను బహిష్కరిస్తున్నట్లు ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగిందని ఆయన వెల్లడించారు. పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘన, అనైతిక ప్రవర్తన పై ఆమెపై చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఇకపై ఆమెకు సిపిఎం పార్టీ నుండి ఎలాంటి సంబంధాలు ఉండవని ఆయన పేర్కొన్నారు.



# విద్యార్థులపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నిరోధించాలి,

- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 26, 2026 :**

విద్యార్థులు, యువతపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నిరోధించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో డిసిపి భాస్కర్ తో కలిసి మాదకద్రవ్యాల నియంత్రణపై త్రైమాసిక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణా, విక్రయం, వినియోగాన్ని నిరోధించేందుకు అన్ని శాఖల



అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మాదకద్రవ్యాలు వినియోగించడం వల్ల కలిగే నష్టాలను ర్యాలీలు, వ్యాసరచన , చిత్రలేఖనం ఇతర వివిధ రకాల పద్ధతుల ద్వారా, మానసిక వైద్య నిపుణులచే శిబిరాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని తెలిపారు. మాదకద్రవ్యాలు నియంత్రించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని, విద్యార్థుల అసాధారణ ప్రవర్తనను పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డ్రగ్స్ రిహాబిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, బాధితులకు సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో గంజాయి సాగు చేయకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని తెలిపారు. చట్ట విరుద్ధంగా మద్యం, గంజాయి, సిగరెట్లను విక్రయించే లైసెన్స్ లేని దుకాణాలను సీజ్ చేయాలని తెలిపారు. మాదక ద్రవ్యాల నియంత్రణలో అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేయాలని తెలిపారు. మంచిర్యాల డి.సి.పి. ఎ. భాస్కర్, (ఐపీఎస్), మాట్లాడుతూ మాదకద్రవ్యాల తరలింపు పై ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేసి నిరోధించడం జరుగుతుందని, ఎక్కడైనా మత్తుపదార్థాల నిల్వ ఉన్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100లో సమాచారం అందించి తగ్గుముఖం పట్టేలా సమన్వయంతో పని చేయాలని తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా అరికట్టేందుకు జిల్లా సరిహద్దులలో శాశ్వత చెక్ పోస్టులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్, విద్య, సంక్షేమ, వైద్య ఆరోగ్య, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపట్టాలి,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 26, 2026:**

రైతు సంక్షేమంలో ప్రభుత్వం చేపట్టిన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియలను నిబంధనల ప్రకారం సమర్ధవంతంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని హాజీపూర్ మండల కేంద్రంలో గల శ్రీ రాజరాజేశ్వరి రైస్ మిల్, శ్రీ సాయి మణికంఠ రైస్ మిల్ లను మండల తహసిల్దార్ పుష్పలతతో కలిసి సందర్శించి ధాన్యం దిగుమతి, నిల్వ ప్రక్రియలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,, మాట్లాడుతూ దాన్యం నిల్వ, తరలింపులో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.



లక్షెట్టిపేట మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాము, ఇటిక్యాల లోని కొనుగోలు కేంద్రాన్ని మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతోపాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తూకం యంత్రాలు, ప్యాడీ క్లీనర్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని గోదాములలో నిల్వ చేయాలని తెలిపారు. కొనుగోలు చేసి తరలించిన మొక్కజొన్నలను సైతం గోదాములలో నిలువ చేయాలని తెలిపారు.

అనంతరం మంచిర్యాల పట్టణంలోని ఎ.సి.సి. ప్రాంతంలో గల హనుమాన్ ఆగ్రో ఇండస్ట్రీస్ ను బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల, బెల్లంపల్లి, తాండూర్ (కోటపల్లి ఇంచార్జ్) తహసిల్దార్లు రఫతుల్లా, కృష్ణ, జ్యోత్స్న లతో కలిసి సందర్శించారు. ప్రభుత్వం రైతుల కొరకు చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎలాంటి అవాంతరాలు లేకుండా పారదర్శకంగా, వేగంగా నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశిత సమయానికి అనుగుణంగా ధాన్యం ప్రక్రియను వేగవంతం చేయాలని, లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు అంశంపై రైతులో అపోహలు గందరగోళ పరిస్థితులు కల్పించే యత్నం చేస్తున్న బిజెపి

- రాజకీయ లబ్ధి కోసమే బిజెపి భరోసా యాత్ర
- గత బిఆర్ఎస్ ప్రభుత్వం కంటే తమ ప్రభుత్వం మరింత మెరుగ్గా వడ్ల కొనుగోలు నిర్వహిస్తుంది
- రాష్ట్ర ప్రభుత్వం వడ్ల కొలుగోలు విషయంలో పూర్తి చిత్తశుద్ధితో పనిచేస్తుంది
- పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది
- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంగళవారం రోజున క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ...వడ్ల కొనుగోలు అంశంపై బీజేపీ రైతుల్లో అపోహలు సృష్టిస్తూ గందరగోళ పరిస్థితులు కల్పించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసమే బీజేపీ భరోసా యాత్ర నిర్వహిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం వడ్ల కొనుగోలు విషయంలో పూర్తి చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. గత రెండు పంటల సీజన్ల నుంచి కేంద్ర ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేయకపోవడం వల్ల మిల్లుల్లో ధాన్యం నిల్వలు పేరుకుపోయాయని పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) ఆర్డర్లు ఇవ్వకపోవడం వల్లే తెలంగాణలో ఈ పరిస్థితి ఏర్పడిందని అన్నారు. మా ప్రజాప్రతినిధులు, అధికారులు, మిల్లర్లు, రైతులతో సమన్వయం చేస్తూ వడ్ల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. మా ముఖ్యమంత్రి, మంత్రులు స్వయంగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. పండిన ప్రతి గింజను కొనుగోలు చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. రైతులు అధైర్యపడవద్దని, ప్రతిపక్షాల మాటలు నమ్మి అయోమయానికి గురికావద్దని సూచించారు. పక్క రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలోనే అధిక ధరకు వడ్ల కొనుగోలు జరుగుతోందని తెలిపారు. కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం కంటే తమ ప్రభుత్వం మరింత మెరుగ్గా వడ్ల కొనుగోలు నిర్వహిస్తోందని పేర్కొన్నారు. గతంలో "వరి వేస్తే ఉరి" అన్న పరిస్థితులను గుర్తు చేస్తూ, ప్రస్తుతం రైతును రాజుగా చేసే దిశగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి పంట దిగుబడి నమోదైందని, అధిక దిగుబడి వచ్చినప్పటికీ రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. రైతులను ఇబ్బందులకు గురి చేసిన ప్రభుత్వం బీజేపీనేనని ఆరోపిస్తూ, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతుల ఉద్యమాల తర్వాత వాటిని వెనక్కి తీసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికలు పూర్తయిన వెంటనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన ఘనత కూడా బీజేపీ ప్రభుత్వానిదేనని విమర్శించారు. రైతు సంక్షేమం పేరుతో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రజలు వాస్తవాలను గుర్తించాలని ఎమ్మెల్యే సూచించారు. రైతు భరోసా యాత్రను తెలంగాణలో కాకుండా ఢిల్లీలో నిర్వహించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని రాష్ట్ర బీజేపీ నాయకులకి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సూచించారు.

# ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలి,

- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 26, 2026: మంచిర్యాల**

జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి కేటాయించబడిన రైస్ మిల్లులు, గోదాములకు తరలించబడిన ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. మంగళవారం జిల్లాలోని జైపూర్ మండలం రామారావుపేట లోని వరలక్ష్మి, సుముఖ గోదాములను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వి. రాములు, మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వరి ధాన్యం కొనుగోలు చేపట్టి కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులు, గోదాములకు తరలించడం జరుగుతుందని తెలిపారు. రైస్ మిల్లులు, గోదాములకు తరలించబడిన ధాన్యం దిగుమతిని వేగవంతంగా చేపట్టాలని, రోజుకి కనీసం 40 నుంచి 50 లారీల వరకు ధాన్యం దిగుమతి చేయాలని తెలిపారు. ధాన్యం దిగుమతికి సరిపడా హమాలీలను సమకూర్చడం జరిగిందని, ధాన్యం దిగుమతి త్వరితగతిన పూర్తి చేసి ఈ నెలాఖరులోగా కొనుగోలు ప్రక్రియ పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని



అధికారులను ఆదేశించారు.

అనంతరం భీమారం తహసిల్దార్ తో కలిసి మండలంలోని అర్కపల్లిలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ప్రభుత్వం రైతుల కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ ఇతర మౌలిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. రైతులతో మాట్లాడి కొనుగోలు కేంద్రంలో ఏర్పడిన హమాలీల సమస్యలు వెంటనే పరిష్కరించారు. ఈ నేపథ్యంలో రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, ఎలాంటి తాలు, తప్ప లేని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి రాజీనామా

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

బీబీనగర్ మండల రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీబీనగర్‌కు చెందిన మాజీ ఎంపీటీసీ-2 గోలి నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, అలాగే ఇందిరమ్మ కమిటీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆయన విడుదల చేసిన ప్రకటనలో, ఇంతకాలం తనకు అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మిత్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ప్రతి సందర్భంలో మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. ప్రజాసేవ లక్ష్యంగా సాగిన తన రాజకీయ ప్రయాణంలో అందరి సహకారం ఎంతో బలాన్నిచ్చిందని పేర్కొన్నారు. కొన్ని వ్యక్తిగత కారణాల వల్లే ఈ నిర్ణయం తీసుకున్నానని, ఇది పూర్తిగా తన వ్యక్తిగత



నిర్ణయమని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు సేవ చేయాలనే తన సంకల్పం కొనసాగుతుందని గోలి నరేందర్ రెడ్డి వెల్లడించారు. ఆయన రాజీనామాతో బీబీనగర్ కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# రైతులు అపోహలు, వదంతులు నమ్మవద్దు,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 26, 2026 :**

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో రాజకీయ ప్రేరేపిత వ్యక్తులు అసత్య ఆరోపణలతో కలిగించే అపోహలు, వదంతులను రైతులు నమ్మవద్దని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను మంచిర్యాల జిల్లా అధికార యంత్రాంగం అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో లారీల కొరత, కొనుగోళ్ళలో పూర్తిస్థాయి నిలిచిపోయిన పరిస్థితి లేదని, అవసరానికి అనుగుణంగా లారీలు, హమాలీలు, గోనె సంచులు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం జిల్లాలో దాదాపు 1 లక్ష 50 వేల నుండి 1 లక్ష 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుండగా ఈ సంవత్సరం ఇప్పటి వరకు 1 లక్ష 5 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, మిగిలిన ధాన్యం కొనుగోలు, రవాణా ప్రక్రియను 10 నుండి 12 రోజులలో పూర్తి చేసేందుకు ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళుతున్నామని, గతంతో పోలిస్తే ఈసారి కొనుగోలు, రవాణా ప్రక్రియ వేగంగా కొనసాగుతుందని తెలిపారు. రైతుల



సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ, పౌరసరఫరాలు, ఎస్.డబ్ల్యూ.సి. శాఖల అధికారులు నిరంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. రైతుల సంక్షేమానికి జిల్లా అధికార యంత్రాంగం కట్టుబడి ఉందని, రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని రైతులను కోరారు.

# పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మంత్రివర్గం నుండి బర్తారాఫ్ చేయాలి

**వెల్దండ,మే,27(జనసముద్రం న్యూస్)**

రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిని మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని మండల కేంద్రంలో బీఆర్ఎస్ బీసీ విభాగం మండల అధ్యక్షుడు పురుగుల నర్సింహ ముదిరాజ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర మంత్రివర్గంలో కొనసాగే అర్హతను మంత్రి కోల్పోయారని, వెంటనే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం స్పందించి మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో మంత్రి వాకిటి శ్రీహరి తన వద్ద ఉన్న కొన్ని పత్రాలను పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అందించగా, ఆ పత్రాలను ఆయన ముఖంపై విసిరివేశారని, సహచర మంత్రిని గౌరవించకుండా, బీసీ వర్గానికి చెందిన నాయకుడిని అవమానించే విధంగా ప్రవర్తించడం అత్యంత దురదృష్టకరమని మండిపడ్డారు.

బీసీ సమాజం గౌరవాన్ని దెబ్బతీసేలా జరిగిన ఈ ఘటనపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే బీసీ సంఘాలు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగుతాయని హెచ్చరించారు. రాష్ట్రంలో



బీసీ నాయకులను తక్కువ చేసి చూపించే ధోరణిని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమన్నారు. అధికార అహంకారంతో వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. బీసీ సమాజానికి అవమానం జరిగితే రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రమేష్ గౌడ్ బీఆర్ఎస్ నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో డ్రగ్స్,గంజాయి నిర్మూలనకు ప్రత్యేక తనిఖీలు

- ఎల్లారెడ్డిపేట మండలంలో కిరాణా పాన్ షాప్స్,బస్టాండ్ ప్రాంతాలలో నార్కోటిక్ జాగిలంతో తనిఖీలు నిర్వహణ.
- మత్తు పదార్థాల విక్రయాలు,రవాణాపై కఠిన చర్యలు తప్పవు

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 26**

ఎల్లారెడ్డిపేట మండలంలోని కిరాణా, పాన్ షాప్స్,బస్టాండ్ పరిసర ప్రాంతాలలో డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా మరియు విక్రయాలను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు ఈరోజు పోలీసు అధికారులు నార్కోటిక్ సహాయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు, బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు.



జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసులు నిరంతరం ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ప్రజల సహకారంతోనే మత్తు పదార్థాల నిర్మూలన, భద్రతా చర్యలు మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని అధికారులు పేర్కొన్నారు

# సమన్వయంతో బాల్య వివాహాల నిర్మూలన సాధ్యం : అదనపు కలెక్టర్ ఎన్. రవి

- పాల్గొన్న డి డి ఎన్ ఎస్ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు సదానిరంజన్ సిద్ధాంతి

**ఎల్కతుర్తి, మే 26 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల ధూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షుడు సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ సమాజంలోని ప్రతి వర్గం సమన్వయంతో పనిచేస్తే బాల్య వివాహాల నిర్మూలన సాధ్యమవుతుందని అదనపు కలెక్టర్ ఎన్. రవి పేర్కొన్నారని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం హనుమకొండ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహ నిషేధ చట్టం--2006 మరియు "బాల్య వివాహ ముక్త్ భారత్"పై జిల్లాలోని పాస్టర్లు, పురోహితులు, ఖాజీలు, బాల్య వివాహ నిరోధక అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి ఎం. విశ్వజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ సమాజంలో మహిళలు అనేక అసమానతలకు గురవుతున్నారని, వాటి నివారణకు బాలిక విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఆడపిల్లలపై వివక్ష లేకుండా బాల్య వివాహాలు జరగకుండా చూడడం అందరి బాధ్యత అని





పేర్కొన్నారు. బాల్య వివాహాల నివారణలో మత గురువుల పాత్ర ఎంతో కీలకమని, వారికి సమాజంలో గౌరవప్రదమైన స్థానం ఉందని తెలిపారు. బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కజాంపురం దామోదర్ మాట్లాడుతూ బాల్య వివాహ నిషేధ చట్టం--2006 ప్రకారం బాల్య వివాహం శిక్షార్హమైన నేరమని తెలిపారు. ఇటువంటి వివాహాలలో ఏ రూపంలోనైనా పాల్గొన్నా, సహకరించినా గరిష్టంగా రెండేళ్ల జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగుల జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ బాల్య వివాహాల నివారణ విషయంలో అప్రమత్తంగా పనిచేస్తున్నామని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి ఎం. విశ్వజ మాట్లాడుతూ గ్రామ, మండల స్థాయిలో బాలల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేసి విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా బాల్య వివాహ నిర్మూలన కోసం రూపొందించిన గోడపత్రికలను అదనపు కలెక్టర్ రవి ఆవిష్కరించారు. అనంతరం బాల్య వివాహ నిర్మూలన ప్రతిజ్ఞను జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ హాజరైన వారితో చేయించారు. కాగా బాల్య వివాహ నిషేధ చట్టం--2006పై జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఇంచార్జి అధికారి ఎస్. ప్రవీణ్ కుమార్, ఎఫ్ఎం ఎంఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం మేనేజర్ ఎర్ర శ్రీకాంత్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో మత పెద్దలు, ఖాజీలు, పాస్టర్లు, గంగు ఉపేంద్ర శర్మ, రెవ. జోసెఫ్ ప్రభాకర్, మంద కుమార్, అమీరుల్లాఖాన్, గణేష్ కుమార్ సిద్ధాంతి, ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు సదానిరంజన్ సిద్ధాంతి, సీడీపీవోలు స్వరూప, ఏసీడీపీవో వి. సింధురాణి, యూడీసీ వెంకట్ రామ్, జిల్లా మిషన్ శక్తి కోఆర్డినేటర్ డి. కళ్యాణి, ఇంచార్జి డీసీపీవో ఎస్. ప్రవీణ్ కుమార్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ ఎస్. భాస్కర్, షేర్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ టి. శిరీష, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్యానెల్ అడ్వకేట్ వ్యాకరణం పద్మ, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఎస్సై సుధాకర్, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంతరించి పోతున్నా జీవ వైవిద్యాన్ని కాపాడుకుందాం....

- పకృతి ప్రేమికుడు.ధైద వెంకన్న......

**మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 26**

మహాబూబబాద్ జిల్లా
హైదరాబాద్ చంద్రన్ గుట్ట లో నైట్ జరిగిన దాసరి హరిబాబు.రేణుక దంపతుల 25 సంవత్సరాల పెళ్లి రోజు వేడుకల్లో వారికి శుభాకాంక్షలు తెలిపి మొక్కను బహుకరించిన హరిత మిత్ర అవార్డు గ్రహీత. తెలంగాణ రాష్ట్ర వాల్టా అతరిటి రాష్ట్ర కమిటీ సభ్యుడు ధైద వెంకన్న.....
ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ........
ఈ రోజు ప్రజలు ఎండ కాలంలో వేడిని తట్టుకోలేక పిట్టల్ల రాలి పోతున్నారు. కొంత మంది ఏసీని ఆశ్రయిస్తున్నారు, ఈ రోజు భారతదేశంలో 500 కోట్ల చెట్ల అవసరం ఉంది. 45 డిగ్రీల నుండి 49 డిగ్రీల వరకు ఉంటేనే తట్టుకోలేక పోతున్నాము అదే 55 డిగ్రీల నుండి 60 డిగ్రీల వరకు మారడానికి ఎక్కువ సమయం పట్టదు, 56 డిగ్రీల వద్ద మానవులు మనుగడ సాగించలేరు, మనం దీనిని అర్థం చేసుకుని ప్రతి ఒక్కరు ఇప్పటి నుంచే మొక్కలు నాటాలి. ఒక మొక్క పెరగడానికి 5 నుండి 7 సంవత్సరాలు పడుతుంది,అదే 2 సంవత్సరాల మొక్కను నాటండి. ఇప్పుడు వర్షాలు కురుస్తాయి, ఖచ్చితంగా రెండు మొక్కలు నాటండి,ఇది కూడా ఏ మొక్కలు పడితే అది నాటవద్దు. కానుగ. నేరేడు. వేప. రేలా. పొగడ. చింత. నల్ల తుమ్మ. తెల్ల






మద్ది ఈ మొక్కలు మాత్రమే నాటాలి ఎందుకంటే వర్ష కాలంలో గాలి దుమరానికి పెదుసు చెట్లు విరుగుతున్నాయి కాని పైన ఉన్న చెట్లు విరుగవు అని అన్నారు. అలాగే ప్రతిదీ ప్రభుత్వామే చేస్తుంది అని వదిలివేయకుండా మన బాధ్యత అనుకోని మొక్కలు నాటలని అన్నారు.
ప్లాస్టిక్ కవర్లు నిషేధం కోసం కృషి చేస్తూనే ఎక్కడికి ఏ పంక్షన్ కు వెళ్లిన ఒక సంచిలో స్టీల్ ప్లేట్. స్టీల్ గ్లాస్ తిడుకొని వెళ్లి ఆ ప్లేటులోనే భోజనం చేస్తు విన్నుతా కార్యక్రమంతో అందరికి ఆదర్శంగా నిలుస్తున్న ప్రకృతి మనిషి ధైద వెంకన్న ఈ కార్యక్రమంలో సంఘమిత్ర కుటుంబ సభ్యులు కోమిరే ఉప్పలయ్య. దోసపాటి మల్లయ్య. పిరోజ్ గణేష్. చాగంటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజకీయాలలో సంచలనాల సృష్టికర్త సంక్షేమ పథకాలు రుచి చూపించిన మహానేత స్వర్గీయ ఎన్టీఆర్ గారికి భారత రత్న ఇచ్చి సత్కరించండి.

- ఎన్టీఆర్ అభిమాన సంఘాల డిమాండ్.
- అటల్ బిహారీ వాజ్పాయ్ ప్రధానిగా ఉండగానే ఎన్టీఆర్ కు ,భారతరత్న. వస్తుందని ఆశించిన అభిమానులు.

**జన సముద్రం న్యూస్ మే 26 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**

భారత రాజకీయాలలో సంచలనాల సృష్టికర్త పేద ప్రజల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, వెనుకబడిన వర్గాలకు చట్టసభలలో, స్థానిక సంస్థలలో ప్రాధాన్యం కల్పించిన మహానేత ఉభయ తెలుగు రాష్ట్రాలలో కేవలం 5 శాతం మంది మాత్రమే వరి అన్నం తింటున్న రోజులలో, రెండు 2 రూపాయలకే కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాలు, ఆర్థికంగా శక్తిలేని అన్ని వర్గాల ప్రజలు, వరి, అన్నం తినే విధంగా ప్రజల ఆకలి తీర్చిన నిజమైన ప్రజానేత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్ టి రామారావు గారి జన్మదిన మహోత్సవం మే నెల 28న రానున్న సందర్భంగా ఆ మహానేతకు కేంద్ర ప్రభుత్వం



భారత అత్యున్నత గౌరవ పురస్కారమైన,, భారతరత్న,, ఇచ్చి ఆ మహానేతను సత్కరించాలని ఎన్టీఆర్ అభిమాన సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ భారత ప్రధానికి విజ్ఞప్తి చేశారు. ప్రాంతీయ పార్టీ గతంలో ఎన్నడూ లేని విధంగా తెలుగుదేశం పార్టీని భారత పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షంగా గుర్తింపు తెచ్చుకునే విధంగా ప్రజాభిమానం పొందిన మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు గారికి భారతరత్న వచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం లో ప్రధాన పాత్ర నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ తీసుకొని శతజయంతులు పూర్తి చేసుకున్న 20 కోట్ల మంది తెలుగువారి అభిమాన నేత స్వర్గీయ ఎన్టీఆర్ గారికి,, భారతరత్న,, ఇచ్చి సత్కరించే విధంగా ఏపీ సీఎం కృషి చేయాలని ఎన్టీఆర్ అభిమానులు కోరుతున్నారు.
భారతరత్న స్వీకరించడంలో ఎన్టీఆర్ కుటుంబ సభ్యుల బేదాభిప్రాయ అభిప్రాయల వల్ల, మహానేతకు భారతరత్నం రావడంలో జాప్యం జరుగుతోందని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంలో సీఎం చంద్రబాబు వెంటనే స్పందించి మహానాడులో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ జన్మ దినోత్సవంనాటికి భారతరత్న ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవాలని అభిమానులు కోరుతున్నారు.

# నార్కోటిక్ డాగ్ "మ్యాక్స్" సహాయంతో గంజాయి అనుమానిత ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు





**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 26**

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ రోజు ప్రత్యేక కూంబింగ్ మరియు తనిఖీ కార్యక్రమం నిర్వహించారు.
కేసముద్రం ఎస్సై కే . క్రాంతి కిరణ్, ఎస్.ఐ నరేష్ ఆధ్వర్యంలో నార్కోటిక్ డాగ్ "మ్యాక్స్", డాగ్ హ్యాండ్లర్ శివరాజ్, పోలీస్ సిబ్బంది కలిసి గ్రామ శివారు ప్రాంతాలు, చెట్ల పొదలు, నిర్మానుష్య ప్రదేశాలు, రైల్వే ట్రాక్ పరిసరాలు, యువత గుమికూడే ప్రాంతాలు మరియు గంజాయి సేవిస్తున్నట్లు అనుమానిత ప్రదేశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.శబరీష్, ఐపీఎస్ మాట్లాడుతూ,
"గంజాయి వంటి మత్తు పదార్థాలు యువత జీవితాలను నాశనం చేస్తున్నాయి. క్షణిక ఆనందం కోసం భవిష్యత్తును పాడు చేసుకోవద్దు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిఘా ఉంచాలి. యువత చదువు, ఉద్యోగం, క్రీడలు మరియు మంచి లక్ష్యాల వైపు అడుగులు వేయాలి. గంజాయి విక్రయాలు, రవాణా లేదా వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే ఈ నెంబర్ కు 8712656999 సమాచారం అందించాలి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి" అని తెలిపారు.
ఎస్సై క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, కేసముద్రం పరిధిలో మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, గంజాయి సేవిస్తూ లేదా విక్రయిస్తూ పట్టుబడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి కుటుంబ సభ్యుల ఆశలను నిలబెట్టాలని సూచించారు.
పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మత్తు పదార్థాల నిర్మూలన కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని, గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో నార్కోటిక్ డాగ్ మ్యాక్స్", డాగ్ హ్యాండ్లర్ శివరాజ్ మరియు కేసముద్రం పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# నియోజకవర్గ పరిధిలో ఫారెస్ట్, అసైన్డ్ రైతుల భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి,

- అర్హులైన రైతులందరికీ ప్రభుత్వ పరంగా కచ్చితంగా న్యాయం జరుగుతుంది,
- మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్,

**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 26**

మహబూబాబాద్ జిల్లా,లో
కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో మహబూబాబాద్ నియోజకవర్గం నెల్లికుదురు, ఇనుగుర్తి, కేసముద్రం, గూడూరు, మహబూబాబాద్ మండలాల పరిధిలో ఫారెస్ట్, రెవెన్యూ, అసైన్డ్ వ్యవసాయ భూముల పరిష్కార సమన్వయ సమావేశం మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్, లఅధ్యక్షతన జరిగింది.
ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, తొర్రూరు, మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు క్రిష్ణవేణి, గణేష్ , తహసిల్దార్లు, ఏడి సర్వే ల్యాండ్ తదితరులు పాల్గొన్నారు,



ఈ సందర్భంగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి ఫారెస్ట్ అసైన్డ్ భూ సమస్యల పరిష్కారం కోసం మండల రెవెన్యూ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని పరిష్కరించాలని తద్వారా పేద ప్రజల మనసుల్లో అధికారులు ఉంటారని తెలిపారు, అందుకు కలెక్టర్ గారు ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలన్నారు,
జెన్ సిపాయి భూములు మొదటి వార్ లో తరతరాల నుండి వారికి వచ్చాయని , అట్టి మండలాలు నెల్లికుదురు, నరసింహా గూడెం సుమారు 250 ఎకరాలు ఉంటాయన్నారు, అలాగే సీతానగారం, గుండెంగా, ముదుపుగల్, నారాయణపురం, నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి చిన్న చిన్న భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కోర్టులో ఉన్న భూ సమస్యల కోసం కలెక్టర్ గారు హైదరాబాద్ స్థాయి, భూ పరిపాలన కమిషనర్ గారిచే చర్చించి ప్రత్యేక దృష్టి పెట్టి క్షేత్రస్థాయిలో జాయింట్ సర్వే నిర్వహించి అర్హులైన నిరుపేద వారికి అందించాలని ఆయన కోరారు,
గతంలో రైతులు ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని నిజమైన లబ్ధిదారులు ప్రస్తుతం ఉన్నారని వారిని మాత్రమే గుర్తించాలని, పేద ప్రజలకు సహాయం చేస్తే ఉద్యోగ తృప్తి లభిస్తుంది అని ఎమ్మెల్యే తెలిపారు,
జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ ఫారెస్ట్, రెవెన్యూ రైతుల భూ సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల వారు జాయింట్ సర్వే నిర్వహించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, సూచించారు,పని ఒత్తిడి ఉన్న గాని ప్రత్యేకంగా ఈ భూ సమస్యలను పరిష్కరించి అర్హులైన నిరుపేదలకు పట్టాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం తరఫున కృషి చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు,
ఈ సమావేశంలో మహబూబాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ గుగులోతు జ్యోతి,రెవెన్యూ, సర్వే సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశా దీపానికి అండగా సమ్మి గౌడ్, యాసాని బాలారెడ్డి

- సేవా స్ఫూర్తికి సలాం.. స్వరూప కుటుంబానికి భరోసా ఇచ్చిన ఫౌండేషన్ అధినేత

**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మే 26**

మహాబూబాబాద్ జిల్లా
కే సముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అనారోగ్యంతో శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న కోరుకొండపల్లి గ్రామానికి చెందిన ఆశ కార్యకర్త స్వరూపను సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత సమ్మి గౌడ్ పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఇటీవల శస్త్రచికిత్స అనంతరం ఇంటికి చేరుకున్న స్వరూప ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా స్వరూప భర్త నాగెల్లి వెంకన్న, పిల్లలు వంశితేజ, ఇంద్రతేజ, కుటుంబ సభ్యులు నాగెల్లి జనార్దన్ -- రమలను కలిసి ఓదార్పు పలికిన సమ్మి గౌడ్, "కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం" అంటూ భరోసా ఇచ్చారు. ఆయన చూపిన మానవత్వానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా సమ్మి గౌడ్ మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఎండనకా, వాననకా సేవలు అందించే ఆశా వర్కర్లు నిజమైన ఆరోగ్య యోధులు. ప్రతి ఇంటి ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ గర్భిణీలు, చిన్నారులు, వృద్ధులకు అంకితభావంతో సేవలందించే స్వరూపలాంటి



కార్యకర్తలు సమాజానికి ఆదర్శం. ఆమె త్వరగా కోలుకుని మళ్లీ ప్రజాసేవలో పాల్గొనాలని కోరుకుంటున్నాను" అన్నారు.
సామాజిక సేవలను తన బాధ్యతగా భావిస్తున్న సమ్మి గౌడ్ ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అండగా నిలుస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సహాయం చేయడం, విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం, గ్రామీణ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. అవసర సమయంలో ప్రజలకు తోడుగా నిలుస్తూ మానవత్వానికి నిదర్శనంగా నిలుస్తున్నారని స్థానికులు కొనియాడుతున్నారు.
ఆశ కార్యకర్త స్వరూప చేసిన సేవలను గ్రామస్తులు గుర్తు చేసుకుంటూ, ఆమె త్వరగా కోలుకుని మళ్లీ ప్రజల మధ్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఆమె పాత్ర చిరస్మరణీయమని పలువురు అభిప్రాయపడ్డారు.

# కాలేజీ విద్యార్థులతో 'పోక్సో చట్టం'పై జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 26**

మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం కాలేజీ విద్యార్థులతో 'పోక్సో ( పోక్సో ) చట్టం - అవగాహన' అనే అంశంపై వర్చువల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. బాలల పట్ల లైంగిక నేరాలను అరికట్టడానికి మరియు చట్టాలపై యువతకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ సదస్సు నిర్వహించారు .?ఈ సదస్సులో
పోక్సో కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ?కొంపెల్లి వెంకటయ్య మాట్లాడుతూ
చిన్నారులపై జరుగుతున్న లైంగిక దాడుల నుండి సంరక్షించే చట్టం ( ఫోక్సో ) లోని కఠిన నిబంధనలను ఆయన వివరించారు. న్యాయ సేవ అధికార సంస్థ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ?నాగేశ్వరరావు మాట్లాడుతూ నేరాలకు పాల్పడితే ఎదురయ్యే శిక్షలతో పాటు, బాధితులకు చట్టం కల్పించే రక్షణ గురించి




విద్యార్థులకు అవగాహన కల్పించారు.
అనంతరం భరోసా సబ్ ఇన్స్పెక్టర్ దీపిక రెడ్డి మాట్లాడుతూ..సోషల్ మీడియా వినియోగంలో విద్యార్థినులు జాగ్రత్తగా ఉండాలని, తెలియని వారి తో సోషల్ మీడియా ద్వారా వ్యక్తిగత సంభాషణలు, ఫోటోలు షేరింగ్ లు దుర్వినియోగం అవుతునట్లు గమనించాలన్నారు. షీ టీమ్ సబ్ ఇన్స్పెక్టర్ సునంద మాట్లాడుతూ చదువుకునే వయస్సులో ప్రేమ అనే వ్యామోహం లో భవిష్యతు ను అంధకారంలో పడేస్తున్నారన్నారు. ఏదైనా ఆపద కలిగితే, వేధింపులకు గురైతే ధైర్యంగా వెంటనే న్యాయ సహాయం కోసం అధికారులను సంప్రదించాలని సూచించారు. వ్యక్తిగత వివరాలు గోప్యంగా ఉంచబడుతాయాన్నారు.
ఈ సదస్సులో సీనియర్ న్యాయవాది చెన్న మల్లా రెడ్డి, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ వి. రాజ్ కృష్ణ, సఖి అడ్మిన్ శ్రావణి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

**జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం మే 26.**

రోహిణి కార్తె ప్రారంభమై ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఉపాధి హామీ కూలీలు పనిచేసే చోటికి వెళ్లి వైద్య సిబ్బందితో కలిసి పనులను పర్యవేక్షిస్తూ పలు సూచనలు చేసి ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను. మజ్జిగను అందజేస్తున్న గంగారం గ్రామ సర్పంచ్ జెజ్జరి రాము గారు వైద్య సిబ్బంది ఏఎన్ఎం పి రమాదేవి. ఆశ కుంజ నాగమణి.ఫీల్డ్ అసిస్టెంట్ జెజ్జరి లక్ష్మయ్య.



# దళితల భూములు ఆయకం పేరుతో రిజిస్ట్రేషన్

**జన సముద్రం న్యూస్ 26/5/2026**

సత్యసాయి జిల్లా ఆమడగూరు మండలం మహమ్మదాబాద్ గ్రామంలో ఎస్సీ మాదిగ కుటుంబాలు 200 కుటుంబాలు ఉన్నాయి అందులో భాగంగా మహమ్మదాబాద్ లో నివసిస్తున్న బావన్న దళితఅనే రైతు దాదాపు 40 సంవత్సరాలు 6శీశీసర్వే నెంబరలో భూమి ఏడెకరాల 32 సెంట్లు భూమి ఉన్నది పంట పెట్టుకుని జీవనం సాగిస్తున్న ఉన్నప్పుడు ఆ భూమి మొహందాబాద్ ముస్తఫా అనే ముస్లిమ్స్ మైనారిటీ వ్యక్తి ఆయకం పేరుతో ఎస్సీ మాదిగ రైతు బావన్న ను మోసం చేసి పేదరికాన్ని ఆర్థిక ఇబ్బందులను గుర్తించి భావనకు 40 వేల రూపాయలు ఆయుకం భూమిని తాకట్టు పెట్టుకొని పేద రైతు భావన్న దగ్గర వేలిముద్ర వేయించుకొని రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు ఆ భూమి పైన



ఇప్పటికీ భావన్న కొడుకులు మన వల్ల ఇప్పటికీ ఆ భూమి దున్ని జీవనం కొనసాగిస్తున్నారు భావన కుటుంబం వారి పిల్లలు ఆ భూమి లేకపోతే 15 కుటుంబాలు కు ఏమైనా జరిగితేముస్తఫా అనే మైనార్టీ సోదరుడు కారణమని ఎమ్మార్పీఎస్ నాయకులు పలక ఆంజనేయులు మరియు గంగులప్ప తెలిపారు గవర్నమెంట్ అండదండలతో పోలీస్ వ్యవస్థ రెవెన్యూ వ్యవస్థతో బెదిరించి మా భూమి మాకు ఇవ్వాలని మేము కొన్నామని ఎమ్మార్వో సర్వర్ నుంచి నోటీసులు పంపిస్తున్నారు కావున ఇప్పటికైనా మా భూమిని పెత్తందారులు నుండి మా కుటుంబాలనుకాపాడతారని ఎమ్మార్పీఎస్ ను ఆశ్రయించి వారి ద్వారా మాకు న్యాయం జరగాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ అధ్యక్షులు పలక ఆంజనేయులు మరియు మండల కమిటీ అధ్యక్షులు ఎనమల గంగలప్ప వారిని ఆశ్రయించగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భూమి పైనే ఉండి మా భూమి మాకు కావాలని నినాదాలు చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ చేసి మా భూమి మాకు ఇప్పిస్తారని కాపాడతారని దళిత లీడర్లకు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పలక ఆంజనేయులు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఇరవగంగులప్ప కదిరి డివిజన్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు విశ్వనాథ్ ఒడిసి మండల కమిటీ సభ్యుడు ఎర్రదొడ్డప్ప ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు టైలర్ నర్సింలు పేట సురేష్ మరియు గౌరవ సదరులు రామాంజనేయులు నంద వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# విత్తన బంతులతో పచ్చదనం పెంచాలి

**●అటవీ శాఖ ఆధ్వర్యంలో సీడ్ బాల్ తయారీపై శిక్షణ కార్యక్రమం**

**జనసముద్రం న్యూస్, జ్ఞానపురం,విశాఖపట్నం,మే27,**

విత్తన బంతులు తో పచ్చదనం పరిడవిల్లాలి అని విశాఖపట్నం చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఐకెవి రాజు పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం కంబాల కొండలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అటవీ శాఖ, విశాఖపట్నం ఆధ్వర్యంలో, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం నేతృత్వంలో విత్తన బంతులు తయారు చేయడం మీద శిక్షణ ఇచ్చారు. అనంతరం చీఫ్ కన్సర్వేటర్ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విత్తనాల బంతులు తయారు చేయాలి అని కోరారు. ఈ రోజు శీతోష్ణస్థితి వేడెక్కడం వలన అందరికీ కలిగే ఇబ్బంది దృష్టిలో ఉంచుకుని వర్షాలు కురిసే సమయం లో విత్తనాల బంతులు కొండల్లో, మైదాన ప్రాంతంలో, తీర ప్రాంతంలో విస్తృతంగా చల్లవలసిన అవసరం ఉంది అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరగించిన పండ్ల విత్తనాలు అటవీ శాఖకు అందజేయండి అని పిలుపునిచ్చారు. దేశీయ విత్తనాలు సేకరించడం అవసరం అని వివరించారు.

ఈ కార్యక్రమానికి సెయింట్. జోసెఫ్ మహిళా కళాశాల, వృక్షశాస్త్ర విభాగాధిపతి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. కె. మాణిక్య కుమారిని



రిసోర్స్ పర్సన్ గా ఆహ్వానించారు. కార్యక్రమంలో పాల్గొన్న సబ్–డీఎఫ్‌వోలు, ఫారెస్ట్ రేంజ్ అధికారులు మరియు వన సేవకులను ఉద్దేశించి మాట్లాడిన డా. మాణిక్య కుమారి, నిరంతర అటవీ నిర్మూలన వల్ల వాతావరణ మార్పులు, అసాధారణ ఉష్ణోగ్రతలు, ఋతు చక్రాల్లో మార్పులు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఈ పరిస్థితులను అధిగమించేందుకు సీడ్ బాల్స్ తయారు చేసి, తక్కువ వృక్ష సంపద ఉన్న ప్రాంతాల్లో విస్తృతంగా చల్లడం ద్వారా సమర్థవంతమైన అటవీ అభివృద్ధి చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే రోడ్ల వెంట పెరిగే రహదారి చెట్లు, పండ్ల చెట్లు, కలప చెట్లు మరియు స్థానిక అటవీ వృక్షాల విత్తనాలను సేకరించి సీడ్ బాల్స్ తయారు చేయాలని సూచించారు. ప్రాక్టికల్ సెషన్‌లో భాగంగా మట్టి, ఆవు పేడ, బూడిద లేదా బొగ్గు పొడి మిశ్రమంతో సీడ్ బాల్స్ తయారీ విధానాన్ని అటవీ శాఖ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమాలు పచ్చదనాన్ని పెంచడమే కాకుండా, పక్షులు, కీటకాలు మరియు ఇతర జీవులకు ఆహారం, ఆశ్రయం కల్పించి జీవ వైవిధ్యం మరియు పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి ఎంతో దోహదపడతాయని ఆమె తెలిపారు.

కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం మాట్లాడుతూ అడవులు పుడమి మీద జీవిస్తున్న అన్ని జీవులకు ఊపిరి అందిస్తాయి అని వివరించారు. ప్రతి ఒక్కరూ 70 శాతం పచ్చి పేడ (ఒకటి రెండు రోజుల నాటిది), 30 శాతం ఒండ్రు తో ఉన్న ఇసుక మట్టి మిశ్రమాన్ని చపాతీ పిండి తరహా లో కలిపి చిన్న చిన్న ముద్దలుగా చేసి ఒకే రకమైన విత్తనాలు మూడు వంతున పెట్టి ఉండ చేయడం ద్వారా విత్తనాల బంతులు తయారు అవుతాయి అని వివరించారు. తయారు అయిన విత్తనాల బంతులు మూడు రోజులు ఆరబెట్టాలి అని పేర్కొన్నారు. సీడ్ బాల్స్ గాలి తగిలే ప్రదేశంలో ఉంచాలి అని కోరారు.

ఈ కార్యక్రమంలో సెయింట్ జోసెఫ్ వుమెన్స్ డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. మాణిక్య కుమారి, డిఎఫ్ఒ సోమసుందరం, పాడేరు డిఎఫ్ఒ ఉమామహేశ్వరి, పార్వతీ పురం డిఎఫ్ఒ ప్రసూన, చింతపల్లి డిఎఫ్ఒ నరసింహారావు, అనకాపల్లి డిఎఫ్ఒ శ్యామ్యూల్, స్క్వాడ్ డిఎఫ్ఒ సునీల్ కుమార్, విశాఖపట్నం సబ్ డిఎఫ్ఒ శ్రీవాణీ తదితరులు మాట్లాడారు. ఉత్తరాంధ్ర ప్రాంతం నుండి రేంజర్ లు, ఇతర అధికారులు, సిబ్బంది నాలుగు వందల మందికి పైగా పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల నిర్వహణకు సమాయత్తం,

**●దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 26, 2026:**

2027 గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సమాయత్తం అవుతుందని దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు తెలిపారు. మంగళవారం సరస్వతి పుష్కరాల 6వ రోజు సందర్భంగా కాళేశ్వరం విచ్చేసిన మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, జగిత్యాల, పెద్దపల్లి కలెక్టర్లతో కలిసి మెగా విశ్రాంతి భవనంలో సమావేశం నిర్వహించారు. సరస్వతి ఆది, అంత్య పుష్కరాల సందర్భంగా భక్తులకు కల్పించిన సౌకర్యాలను, మ్యూజియంను పరిశీలించారు. ఈ సందర్భంగా దేవాదాయ కమిషనర్ హనుమంతరావు, మాట్లాడుతూ రాబోయే గోదావరి





పుష్కరాల నిర్వహణకు ప్రభుత్వం సుమారు 1 వేయి కోట్ల రూపాయల నిధులు విడుదల చేసేందుకు సిద్ధంగా ఉందని, సరస్వతి పుష్కరాల సందర్భంగా ఎదురైన లోటుపాట్లను గుర్తించి, గోదావరి పుష్కరాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతాల జిల్లాల కలెక్టర్లతో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. పుష్కరాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున పారిశుధ్యం, త్రాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్, విద్యుత్ సరఫరా, వీఐపీ, వివిఐపిలు పర్యటనలకు ఏర్పాట్లు, ఇతర అంశాలపై జిల్లాల వారీగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గోదావరి నదిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయం దర్శించుకుని హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో నిజామాబాద్, నిర్మల్ జిల్లాల అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పాజీపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం...

**●ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చింతల భాగయ్య, ఉపాధ్యక్షులు కన్ని బోయిన నర్సింలు....**

**మెదక్ జిల్లా, ప్రతినిధి, మే 26( జన సముద్రం న్యూస్ ):-**

కొల్చారం మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ఎన్నికలు ఘనంగా నిర్వహించబడ్డాయి. గ్రామంలోని ముదిరాజ్ సంఘ సభ్యులు, పెద్దలు, యువత, ప్రముఖుల సమక్షంలో జరిగిన సమావేశంలో సంఘ భవిష్యత్ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, సామాజిక ఐక్యత తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం ఏకగ్రీవ నిర్ణయంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.

సంఘ అధ్యక్షులుగా చింతల భాగయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా కన్నెబోయిన నర్సింహులు ముదిరాజ్, క్యాషియర్‌గా కన్నెబోయిన వేణు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా చింతల చంద్రశేఖర్ ముదిరాజ్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన నాయకులకు సంఘ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

నూతనంగా ఎన్నికైన సంఘ అధ్యక్షుడు చింతల భాగయ్య ముదిరాజ్ మాట్లాడుతూ, సంఘ సభ్యులందరి సహకారంతో ముదిరాజ్ సంఘాన్ని









మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, యువతకు ప్రోత్సాహం, విద్యా మరియు సామాజిక కార్యక్రమాల నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని ఆయన అన్నారు. ఉపాధ్యక్షుడు కన్నెబోయిన నర్సింహులు ముదిరాజ్ మాట్లాడుతూ సంఘ సభ్యులందరూ ఐక్యంగా ఉంటే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరినీ కలుపుకుని ముందుకు తీసుకెళ్తామని సంఘ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని, సభ్యుల మధ్య సమన్వయం పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని సంఘ ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకత పాటిస్తూ సభ్యుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు సమిష్టిగా కృషి చేద్దాం,

**● మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 26, 2026:**



బాల్య వివాహాల నిర్మూలనకు సమిష్టిగా కృషి చేద్దామని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో మహిళా సంక్షేమ వారోత్సవాలలో భాగంగా బాల్య వివాహాల నిర్మూలనపై డిసిపి భాస్కర్ తో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా బాల్య వివాహాల నిర్మూలనపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మంచిర్యాల జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంగా కృషి చేయాలని తెలిపారు. బాల్య వివాహాలు సమాజ అభివృద్ధికి అడ్డంకిగా మారుతున్నాయని, చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. బాల్య వివాహాల నిరోధక చట్టం ప్రకారం 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు బాలురకు వివాహాలు జరపడం చట్ట విరుద్ధమని తెలిపారు. తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువత సమాజంలో అవగాహన పెంపొందించి బాల్య వివాహాలను అరికట్టేందుకు బాధ్యతగా వ్యవహరించాలని, బాల్య వివాహాల నివారణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని తెలిపారు. బాల్య వివాహాల దుష్ప్రభావాలు, చట్టపరమైన, నివారణ చర్యలపై రూపొందించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, బెల్లంపల్లి ఎ సి పి లు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బునాదిగాని కాలువ ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం

**●ధ్వంసమైన కల్వర్టుల నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలి**

**●ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి**

**●ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**





బీబీనగర్ మండలంలోని ఎర్రకుంట (మక్త అనంతారం) సమీపంలో ఉన్న బునాదిగాని కాలువ ప్రాంతాన్ని మంగళవారం రోజున భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మండల నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా దెబ్బతిన్న కల్వర్టులను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించి,వాటి పరిస్థితిపై అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. ధ్వంసమైన కల్వర్టుల నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని సూచిస్తూ,ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,పొట్టోల శ్యామ్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్,మండల ప్రజాప్రతినిధులు,నాయకులు,అధికారులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ నుండి జి. కవితపై బహిష్కరణ వేటు..



**●సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య.**

**మహేశ్వరం, మే 26, జనసముద్రం న్యూస్:**

సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు గుగులోతు కవితను పార్టీ నుండి బహిష్కరించడం జరిగిందని సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య తెలిపారు. మంగళవారం ఇబ్రహీంపట్నంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో కవితను బహిష్కరిస్తున్నట్లు ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగిందని ఆయన వెల్లడించారు. పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘన, అనైతిక ప్రవర్తన పై ఆమెపై చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఇకపై ఆమెకు సిపిఎం పార్టీ నుండి ఎలాంటి సంబంధాలు ఉండవని ఆయన పేర్కొన్నారు.

# జన్నారంలో బీభత్సం సృష్టించిన ఈదురు గాలులు

**జన సముద్రం, మే 26, జన్నారం మండలం:-**

జన్నారం మండలంలో మంగళవారం రోజున మధ్యాహ్నం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షానికి అపార నష్టం వాటిల్లిందని ప్రజలు వాపోయారు. ఈరోజు మంగళవారం వారసంత కావడంతో దేరాలు వేసుకున్న కూరగాయల మార్కెట్ వారి దుకాణాల దేరాలు బస్టాండ్ ప్రాంతంలో దుకాణాలపై ఉన్న రేకులు ఎగిరిపోవడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. కూరగాయలు సైతం తడవడంతో మార్కెట్ ప్రజలు ఆందోళనకు గురయ్యారు. అలాగే మార్కెట్ యార్డులో ఉన్నటువంటి వడ్లు మొత్తం తడిచిపోవడం జరిగింది.





# పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

**జన సముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, మే 26, మెదక్ జిల్లా**

చిన్న శంకరంపేట మండలం మడూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫలితాలలో 500 పైగా మార్కులు సాధించిన 15 మంది విద్యార్థులకు పాఠశాల ఆవరణలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని జడ్పీ పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన చింతాకుల లహరి (561) గ్రామ సర్పంచ్ దివ్య లింగం గౌడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి శాలువాతో సన్మానించారు.



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం ,మే,27,2026

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి : జీసీడీవో సునీత





**ఎల్కతుర్తి, మే 26 (జనసముద్రం)**

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా గర్ల్స్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారి సునీత అన్నారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల అభివృద్ధి కార్యాలయం ఆవరణలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలలో భాగంగా మండలంలోని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో "ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట" కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ, ఎంపీడీవో విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీసీడీవో సునీత మాట్లాడుతూ 2026-2027 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలని సూచించారు.

మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్రోల్మెంట్ తక్కువగా ఉన్న పాఠశాలల ఉపాధ్యాయులను, విద్యార్థుల బలం ఎక్కువగా ఉన్న పాఠశాలలకు డిప్యూటేషన్‌పై పంపించే అవకాశం ఉందన్నారు. ప్రతి పాఠశాలలో ప్రస్తుతం ఉన్న విద్యార్థుల సంఖ్యకు అదనంగా కనీసం 20 శాతం మంది విద్యార్థులను చేర్పించేందుకు కృషి చేయాలని సూచించారు. జూన్ 3న గ్రామసభలు, బడిబాట ర్యాలీలను ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి భారీ స్థాయిలో నిర్వహించాలని కోరారు. ఎంపీడీవో విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలు, నాణ్యమైన విద్య గురించి ఇంటింటి ప్రచారం నిర్వహించాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అందుతున్నందున విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లావణ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, ఎంఆర్పీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాటూరులో కుష్టు రోగులకు నిత్యావసర సరుకుల పంపిణీ

**ఉయ్యూరు (కాటూరు), మే 26:**
**జనసముద్రం ప్రతినిధి సురేష్**

కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలం కాటూరు గ్రామంలో మానవత్వంతో కూడిన ఓ గొప్ప సేవా కార్యక్రమం నిర్వహించారు. 'ఫార్ కార్నర్స్ మిషన్స్' డైరెక్టర్లు ఆశిష్ కుమార్, ప్రవీణ్ కుమార్ ల సౌజన్యంతో గ్రామానికి చెందిన 40 మంది కుష్టు వ్యాధి బాధితులకు (కుష్టు రోగులకు) నెలకు సరిపడా నిత్యావసర సరుకులను ఉచితంగా పంపిణీ చేశారు. కాటూరు గ్రామంలోని వేమూరి జాన్సన్ నివాస ఆవరణంలో ఈ కార్యక్రమం జరిగింది. సిడ్నీ స్కూల్ కరస్పాండెంట్ శాంతి ఆధ్వర్యంలో ఈ పంపిణీ కార్యక్రమాన్ని అత్యంత క్రమశిక్షణతో నిర్వహించారు.

**ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ:**

సమాజంలో వెనుకబడిన, అనారోగ్యంతో



బాధపడుతున్న నిరుపేదలను ఆదుకోవడం అందరి బాధ్యతని, వారి ముఖాల్లో ఆనందం చూడటమే తమ సంస్థ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. బాధితులకు నెలరోజుల పాటు ఇబ్బంది లేకుండా అన్ని రకాల నిత్యావసర వస్తువులను అందించడం జరిగిందని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, స్వచ్ఛంద సేవకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు. సరుకులు అందుకున్న బాధితులు ఫార్ కార్నర్స్ మిషన్స్ డైరెక్టర్లకు, సిడ్నీ స్కూల్ కరస్పాండెంట్ శాంతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు..

# వాసవి జాగృతి క్లబ్ ఆధ్వర్యంలో సుగంధి వాటర్ పంపిణీ



**రామవరప్పాడు(విజయవాడ):**
**జనసముద్రం ప్రతినిధి సురేష్**

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ తిరువీధి వేణుగోపాల్, గవర్నర్ పొట్టి ముత్యపు ప్రభాకరరావు సూచనల మేరకు.. వాసవి జాగృతి ఇంటర్నేషనల్ పితృదేవోభవ క్లబ్ ఆధ్వర్యంలో 'అమ్మ నాన్న మజ్జిగ' పంపిణీ కార్యక్రమం 55వ రోజుకు చేరింది. ఎండ తీవ్రత



దృష్ట్యా బాటసారులు, వాహనదారులు, ఆటో ప్రయాణికులకు సబ్జా, సుగంధి వాటర్ పంపిణీ చేశారు.

ఈ రోజు కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షులు జూలూరు నాగేశ్వరరావు వద్ద సరుకులు కొనుగోలు చేసే షాపుల యజమానులు దాతలుగా వ్యవహరించారు. దాతల వ్యాపారాలు వృద్ధి చెందాలని క్లబ్ ప్రతినిధులు ఆకాంక్షించారు.

ప్రయాణికుల దాహం తీర్చిన ఆర్టీసీ సిబ్బంది

కార్యక్రమం జరుగుతుండగా ఒక ఆర్టీసీ బస్సు డ్రైవర్, కండక్టర్ బస్సును ఆపి సుగంధి వాటర్ తాగారు. అనంతరం బస్సులోని ప్రయాణికులకు కూడా అందించాలని కోరుతూ కాసేపు బస్సును నిలిపారు. క్లబ్ సభ్యులు ప్రయాణికులందరికీ సుగంధి నీటిని పంపిణీ చేసిన తర్వాతే బస్సు ముందుకు సాగింది.

నిర్వాహకుల ప్రకటన:

"డబ్బు ఖర్చు కంటే కూడా, ఎండలో ప్రయాణిస్తున్న వారి దాహం తీర్చినప్పుడు వారి ముఖాల్లో కనిపించిన తృప్తి, వారు చెప్పిన మాటలే మాకు ఎంతో సంతోషాన్ని, మానసిక ఆనందాన్ని ఇచ్చాయి."

ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూలూరు నాగేశ్వరరావు, సెక్రటరీ వుడత్తు నరేంద్ర, కోశాధికారి తమ్మన సుబ్బారావు తదితరులు పాల్గొని పంపిణీని పర్యవేక్షించారు.

# ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు..
# 11వ వార్డు లో జరిగిన పారిశుద్ధ్య పనులు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, మే 26 ;**

మాచర్ల పట్టణంలో మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు.. మంగళవారం మాచర్ల పట్టణంలోని 11వ వార్డులో పారిశుద్ధ పనులను చేపట్టడం జరిగినది. మున్సిపల్ కమిషనర్ వేణు బాబు, యెనుముల కేసవరెడ్డి పర్యవేక్షణలో డ్రైనేజీ పనులు, వ్యర్థాల క్లీనింగ్, తాగునీటి సమస్యలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పోరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, 11వ వార్డు కౌన్సిలర్ బుట్టి చంద్ర, జరుగుమల్లి చెన్నయ్య, బూత్ ఇన్‌చార్జ్ జ్యోతి అంజి దగ్గరుండి మున్సిపల్ సిబ్బందితో చేయించడం జరిగింది.





# జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్ళూరి శ్రీరామ్ ను కలిసిన పల్నాడు శ్రీను



**జనసముద్రంన్యూస్, మాచర్ల, మే 26;**

వరికెపూడిశెల ప్రాజెక్టు నిర్మాణం కోసం మనం ఇచ్చిన అర్జీల స్టేటస్ కనుక్కునేందుకు మంగళవారం మంగళగిరి లోని జనసేన పార్టీ ఆఫీస్ కు పల్నాడు శ్రీను వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా పల్నాడు శ్రీను మాట్లాడుతూ.. అదృష్టం కొద్ది జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ తాళ్లూరి ని కలవడం జరిగింది. శ్రీరామ్ తాళ్లూరి కి కూడా వరికెపూడిసెల అర్జీ ఇవ్వడం జరిగిందిని, ప్రాజెక్టు సాధించడం కోసం ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా కృషి చేయాలని కోరడం జరిగిందని, అదేవిధంగా రైతు ఆత్మహత్యలు చేసుకోకుండా, పల్నాడు రైతులకు భరోసా ఇవ్వమని కోరడం జరిగింది.

దీనికి స్పందించిన శ్రీరామ్ తాళ్ళూరి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్తానని, తనవంతుగా గట్టిగా కృషి చేస్తానని రామ్ తాళ్లూరి చెప్పటం జరిగిందని పల్నాడు శ్రీను తెలిపారు.

# ఖడాక్టర్ విజయ్ కుమార్ వర్ధంతి సందర్భంగా జాషువా గ్రంథాలయం సభ్యులు, జన విజ్ఞాన వేదిక సభ్యులు కార్యక్రమానికి రావాలని కలెక్టర్ కి విజ్ఞప్తి.







**నెల్లూరు, మే 26, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

మంగళవారంసాయంత్రం జాషువా గ్రంధాలయము సభ్యులు జనవిజ్ఞాన వేదిక సభ్యులు జిల్లాకలెక్టర్ హిమాన్షు శుక్లా ని కలిసి ఈ నెల 26,27,28 తేదీలలో టౌన్ హాల్లో సాయంత్రం దివంగత డాక్టర్ విజయకుమార్ గారి వర్ధంతి సందర్భంగా ప్రపంచ మేధావి డా.బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర అలాగే మహాత్మా జ్యో రావు పూలే చరిత్ర గౌతమ బుద్ధుని చరిత్రకు సంబంధించిన నాటకాలను అభ్యుదయ అర్ట్ అకాడమీ వారిచే నాటక ప్రదర్శనలకుని ఆహ్వానించటం జరిగింది. కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.

ఈ కార్యక్రమంల్ జాషువా గ్రంధాలయము వర్కింగ్ ప్రెసిడెంట్ యస్.కె.ఖాసిం కుసుమ కుమారి జనవిజ్ఞాన వేదిక సభ్యులు శ్రీని వాస్ ,చక్రపాణి,కొమ్మల కృష్ణయ్య,మిరియాల వెంకట రమణ,పాశం ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో హైలైట్ ఏమిటంటే కలెక్టర్ ని సత్కరించబోయిన సభ్యులను వారిస్తూ ఈ సన్మానం చేయించుకొనుటకు ఈ వయసులో సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్న ఖాసిం కి సన్మానం చేయాలని వారే ఖాసింగారిని సత్కరించటం గొప్ప విశేషంగా చెప్పుకుంటున్నారు.

# కిషోరి వికాసం 2026 వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమం

**నెల్లూరు, మే 26, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

ఉమ్మడి నెల్లూరు జిల్లా జిల్లా తడ మండలం లో ఉన్న కాదులూరు గ్రామం లో ప్రతి మంగళవారం ప్రతి శుక్రవారం లలో నిర్వహణ భాగంగా కాదలూరు సచివాలయం పరిధిలోని అంగన్వాడి కేంద్రంలో కిషోర్ బాలికల నైపుణ్యం ఆరోగ్యం మరియు చట్టాల గురించి 11 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపు బాల బాలికల శిక్షణ తరగతులు జరిగినది దీనిలో పాల్గొన్న వెల్ఫేర్ సోనియా, సూపర్వైజర్ లక్ష్మీనారాయణమ్మ అంగన్వాడి కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# 27 ,28 ఒంటిమిట్టలో టిడిపి మహానాడు ను జయప్రదం చేయాలి
## - టిడిపి అధ్యక్షుడుగజ్జల నరసింహారెడ్డి

**ఒంటిమిట్ట ,జనసముద్రం న్యూస్, మే 26:**

రాజంపేట అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జగన్మోహన్రాజు ఆదేశాల మేరకు ఈనెల 27, 28 తేదీలలో ఉదయం 9 గంటలకు ఒంటిమిట్ట హరిత కళ్యాణ మండపంలో నిర్వహించే మహానాడు ను ఒంటిమిట్ట మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు జయప్రదం చేయాలని ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి పిలుపునిచ్చారు.

టిడిపి నాయకులు కార్యకర్తలకుతెలియజేయునది ఏమనగా.. ఒంటిమిట్టలోని హరిత కళ్యాణ మండపం నందు ఒంటిమిట్ట మండలానికి సంబంధించిన తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాన్ని ఈ నెల 27, 28 తేదీలలో ఉదయం 9 గంటల నుండి ఘనంగా నిర్వహించనున్నారు.

ఈ కార్యక్రమానికి పార్టీ అబ్జర్వర్లు, ఇన్‌చార్జి జగన్మోహన్ రాజు తదితర ముఖ్య నాయకులు



హాజరుకానున్నారు. పార్టీ భవిష్యత్ దిశా నిర్దేశం, కార్యాచరణ, బలోపేతం కొరకు ఈ మహానాడు కార్యక్రమం ఎంతో కీలకంగా భావిస్తున్నట్లు తెలిపారు

అలాగే మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరియు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్ అలాగే పార్టీ హైకమాండ్ వర్చువల్ విధానంలో కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయనుంది. వారి సూచనలు, మార్గదర్శకత్వానికి అనుగుణంగా పార్టీని మరింత బలోపేతం చేసి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ఈ మహానాడు ఎంతో ముఖ్యమైన కార్యక్రమంగా నిలుస్తుంది అన్నారు

కార్యక్రమ ప్రాంగణంలో రెండు ఎల్ఈడీ స్క్రీన్‌లను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడమేకాకుండా, భోజనం, వసతి మరియు ఇతర అన్ని రకాల సౌకర్యాలను పూర్తి స్థాయిలో సిద్ధం చేయడం జరిగిందన్నారు.

అందువల్ల ఒంటిమిట్ట మండలంలోని ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త తప్పనిసరిగా ఈ రెండు రోజుల కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము. క్రమశిక్షణ, నిబద్ధతతో కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

# సూళ్లూరుపేట రెగ్యులర్ ఆర్డీవోగా 'వి. దేవేంద్ర రెడ్డి' నియామకం,ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ
## ఇన్‌ఛార్జ్ బాధ్యతల నుండి పూర్తి స్థాయి రెగ్యులర్ ఆర్డీవోగా పదవీ బాధ్యతలు.



**నెల్లూరు, మే 26, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

ఉమ్మడి నెల్లూరు జిల్లా సూళ్లూరుపేట రెవెన్యూ డివిజన్ పూర్తి స్థాయి రెగ్యులర్ రెవెన్యూ డివిజనల్ అధికారి గా శ్రీ వి. దేవేంద్ర రెడ్డి ని నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం తిరుపతిలోని కేఆర్ఆర్సీ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన, గత కొంతకాలంగా సూళ్లూరుపేట డివిజన్ ఇన్‌ఛార్జ్ ఆర్డీవోగా కూడా అదనపు బాధ్యతలను అత్యంత సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారు.

ఇన్‌ఛార్జ్ కాలంలోనే డివిజన్‌లోని అన్ని మండలాల రెవెన్యూ వ్యవహారాలపై పూర్తి పట్టు సాధించిన దేవేంద్ర రెడ్డి ని.. ఇప్పుడు ప్రభుత్వం ఇక్కడే పూర్తి స్థాయి రెగ్యులర్ ఆర్డీవోగా ఖరారు చేస్తూ ఆదేశాలు ఇవ్వడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ మరియు కోర్టు పరిధిలోని భూ వివాదాల పరిష్కారంలో సుదీర్ఘ అనుభవం ఉన్న ఆయన రెగ్యులర్ అధికారిగా రావడం వల్ల, డివిజన్ వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న పలు కీలక భూ సమస్యలు, కోర్టు వివాదాలు త్వరితగతిన కొలిక్కి రానున్నాయి. సూళ్లూరుపేట రెగ్యులర్ ఆర్డీవోగా అధికారికంగా పూర్తి బాధ్యతలు స్వీకరించారు.

# మాచర్ల పట్టణంలో క్లస్టర్ 3 పరిధిలో 27,28 తేదీల్లో జరిగే మహానాడు
## పండుగకు రండి కదలిరండి : దుర్గారావు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, మే 26;**

మాచర్ల పట్టణం లో పత్తి ఫ్యాక్టరీ ఆవరణశీలో వున్న శ్రీనివాస్ కళ్యాణ మండపంలో మహానాడు కార్యక్రమం జరుగును. కావున ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, బూత్ ఇంఛార్జ్ లు, అనుబంధ కమిటిలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గోనవలసిందిగా మనవి చేస్తూ ప్రతి ఒక్కరు ఐడికార్డ్స్ తప్పని సరిగా వేసుకొని రావాలాని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పోరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు తెలియజేశారు.



# ద్వారకాతిరుమల గ్రంథాలయంలో ఉత్సాహంగా సాగిన సమ్మర్ క్యాంప్ చిత్రలేఖన పోటీలు.


**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 26 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల శాఖా గ్రంథాలయంలో సమ్మర్ క్యాంప్ (వేసవి శిక్షణా తరగతులు) లో భాగంగా మంగళవారం ఉదయం 9 గంటలకు విద్యార్థుల కోసం చిత్రలేఖన పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో స్థానిక పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ చిత్రలేఖన పోటీకి 'తమకు నచ్చిన చిత్రాన్ని గీయడం' అనే ఆసక్తికరమైన థీమ్‌ను ఎంపిక చేశారు. విద్యార్థులు తమ సృజనాత్మకతకు పదును పెడుతూ అద్భుతమైన చిత్రాలను గీసి అలరించారు. ఈ కార్యక్రమానికి రామాయణం కేశవాచారి ముఖ్యఅతిథిగా విచ్చేశారు.
సమ్మర్ క్యాంప్‌లో నిర్వహించే వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడానికి



ఆయన స్పాన్సర్‌గా వ్యవహరించడం విశేషం. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎన్. సిహెచ్. రామకృష్ణ, రిసోర్స్ టీచర్ శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు. పలువురు విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల ప్రతిభను తిలకించారు.

# శాప్ చైర్మన్ ను కలిసిన పరసా రాజా



**నెల్లూరు, మే 26, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్ల మెంట్ తెలుగుయువత ఉపాధ్యక్షుడు పరసా రాజా శాప్ చైర్మన్ రవి నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సన్మానించి, గజమాలతో అభిమానులు ఘనంగా సత్కరించారు. అనంతరం పరసా రాజా తిరుపతి పార్లమెంటరీలో ఉన్న పలు సమస్యల గురించి సబ్ చైర్మన్ రవి నాయుడుకి తెలపగా ఆయన సానుకూలంగా స్పందించారని తెలియజేశారు.

# జెడ్పీటిసి కి జన్మదిన శుభాకాంక్షలు.

**నెల్లూరు, మే 26, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

ఉమ్మడి నెల్లూరు జిల్లా సత్యవేడు నియోజకవర్గం లో జడ్పీటిసిగా ఇది వరకు ఎరుగని భారీ మెజార్టీని కైవసం చేసుకొని పదవి బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే ప్రజా సమస్యలపై జిల్లా స్థాయిలో గలమేతి అనేక గ్రామలలో వారి యొక్క సొంత నిధులతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన ప్రాముఖ ప్రజా ప్రతినిధిగా పేరు పొందాన ఉమ్మడి చిత్తూరు జిల్లా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ మెంబర్ విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి కి నా యొక్క హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. వీరిని గూర్చి చెప్పుకోవాలంటె సామాజిక మాధ్యమాల వర్ణనకే సరిపోదు, వారు సోషల్ మీడియాలో ప్రచురించుకోవడం నచ్చకే ఆమె ప్రతిభను మండల ప్రజలు గుర్తుతెరగక పోవచ్చేమో, ఇప్పటికి కూడా అనేక అభివృద్ధి కార్యక్రమలలో తనదంటూ శైలిలో చురుగ్గా పాల్గొంటున్నారు. ఈరోజు జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న విజయలక్ష్మి చంద్రశేఖర్



రెడ్డికి మరొక్కసారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు, విరికి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో మరెన్నో పదవులను అలంకరించి అనేక జన్మదిన వేడుకలుజరుపుకోవాలనిఅష్టైశ్వర్యాలతోఆయురారోగ్యాల తో కలకాలం వర్ధిల్లాలని కోరుకుంటున్నా.

# కారంపూడి లో "డిజిటల్ మహానాడు" ఏర్పాట్లు ను పరిశీలించి, కేడర్ కు పలు సూచనలు చేసిన గౌతమ్ రెడ్డి

**జనసముద్రంన్యూస్, కారంపూడి, పల్నాడు జిల్లా, మే 26 ;**

మాచర్ల నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి క్లస్టర్స్ నందు ఈ నెల 27,28 తేదీల్లో నిర్వహించే డిజిటల్ మహానాడు కార్యక్రమంలో భాగంగా మంగళవారం కారంపూడి మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపం మరియు శ్రీ పద్మావతి కన్వెన్షన్ నందు చేస్తున్న ఏర్పాట్లను టీడీపీ యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి పరిశీలించి, కేడర్ కు పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి



నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడి చదువుల గుడి: ఒంటిమిట్ట ఎంఈఓ లు వీరశేఖర్, బ్రహ్మయ్య

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులకు సూచన






**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 26:**

బడి పండగ కార్యక్రమంలో భాగంగా ఒంటిమిట్ట మండల విద్యాశాఖ అధికారులు వీరశేఖర్, బ్రహ్మయ్యలు మంగళవారం ఒంటిమిట్ట హరిజనవాడ, నరసన్నగారి పల్లె ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థుల , సౌకర్యాలు, బోధన విధానాలను, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం తదితర అంశాలను పరిశీలించారు.
అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమై పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు.
ప్రభుత్వ పాఠశాలలు "చదువుల గుడులు" అని పేర్కొంటూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ విద్య, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బోధన వంటి సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్నాయని వివరించారు.
ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు.

# గోస్తని నదిలో అక్రమ ఇసుక తవ్వకాలపై గిరిజనుల ఆందోళన

## అనంతగిరి మండలంలో ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని బీజేపీ అధ్యక్షులు సోమరాజు డిమాండ్

**అనంతగిరి, మే 26 (జనసముద్రం):**

భారతీయ జనతా పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు అద్దాల సోమరాజు తెలిపిన వివరాల ప్రకారం, అనంతగిరి మండలంలోని చిలకలగడ, కాశిపట్నం మరియు పరిసర ప్రాంతాల్లో గోస్తని నది పరివాహక ప్రాంతాల్లో అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయనే అంశంపై స్థానిక గిరిజనులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో భారీ వాహనాలతో ఇసుక తరలింపు కొనసాగుతోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండానే కొందరు వ్యక్తులు ఇసుకను అక్రమంగా తవ్వి విక్రయిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.
గ్రామ ప్రజల వాదన ప్రకారం, సాధారణ గిరిజనులకు ఇళ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుక కూడా అందుబాటులో లేకపోతుండగా, అక్రమ రవాణాదారులు మాత్రం పెద్ద ఎత్తున లాభాలు ఆర్జిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక దోపిడీ కారణంగా నది తీరాలు దెబ్బతింటుండటంతో పాటు భూగర్భ జలాలపై ప్రతికూల ప్రభావం పడుతోందని పర్యావరణ



కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు.
ఈ వ్యవహారంపై రెవెన్యూ మరియు పోలీస్ శాఖల పర్యవేక్షణలో లోపాలు ఉన్నాయని కొంతమంది స్థానికులు ఆరోపిస్తూ, సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ ఆరోపణలపై అధికారుల నుంచి అధికారిక స్పందన రావాల్సి ఉంది. సంబంధిత శాఖలు పారదర్శక విచారణ నిర్వహించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని గ్రామస్తులు కోరుతున్నారు.
ఇటీవల గ్రామ సమావేశాల్లో కూడా ఈ అంశం ప్రధాన చర్చగా మారింది. "అమాయక గిరిజనులకు ఇసుక దొరకదు.. కానీ అక్రమ రవాణా మాత్రం ఆగడం లేదు" అంటూ పలువురు గ్రామ పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ తవ్వకాల వల్ల గ్రామీణ రహదారులు దెబ్బతింటుండటంతో పాటు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.
ప్రజల ప్రధాన డిమాండ్లు
గోస్తని నది పరివాహక ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి
అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలి
స్థానిక గిరిజనులకు చట్టబద్ధంగా ఇసుక అందించే విధానం అమలు చేయాలి
అధికారుల నిర్లక్ష్యం ఉంటే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
ఈ వ్యవహారంపై జిల్లా అధికారులు, గనుల శాఖ, రెవెన్యూ మరియు పోలీస్ శాఖలు వెంటనే స్పందించి వాస్తవ పరిస్థితులను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నట్లు అద్దాల సోమరాజు తెలిపారు.

# న్యూఢిల్లీ 'వికసిత్ భారత్-2047' జాతీయ సదస్సులో సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ.. నియోజకవర్గానికి అరుదైన గౌరవం

**- ఆంధ్రప్రదేశ్ నుండి ఎంపికైన 10 మంది అత్యున్నత ప్రతినిధుల్లో ఒకరిగా నిలిచిన డాక్టర్ విజయశ్రీ.**
**- భవిష్యత్ భారత నిర్మాణం, విద్య, వైద్య రంగాల బలోపేతంపై జాతీయ వేదికపై పదునైన ప్రసంగం**
**- దేశవ్యాప్త ప్రజాప్రతినిధులు, మేధావులతో కలిసి ప్రజా సంక్షేమ అజెండాపై కీలక అభిప్రాయాల మార్పిడి**

**నెల్లూరు, మే 26, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

దేశ రాజధాని న్యూఢిల్లీ వేదికగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "బిల్డింగ్ వికసిత్ భారత్-2047" జాతీయ సదస్సులో సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. 2047 నాటికి భారతదేశాన్ని సర్వతోముఖాభివృద్ధి దిశగా నడిపించేందుకు కేంద్ర ప్రభుత్వం, వివిధ జాతీయ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ ఉన్నత స్థాయి సదస్సు నిర్వహించబడింది. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం మీద కేవలం 10 మంది ప్రతినిధులను మాత్రమే ఎంపిక చేయగా..




అందులో మన సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ విజయశ్రీ ఒకరిగా ఎంపికై, జాతీయ వేదికపై ఏపీ గళాన్ని వినిపించడం విశేషం.
జాతీయ వేదికపై ఆకట్టుకున్న విజయశ్రీ ప్రసంగం
ఈ సదస్సులో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రముఖ ప్రజాప్రతినిధులు, పార్లమెంట్ సభ్యులు, ఐఏఎస్ అధికారులు మరియు మేధావులతో కలిసి ఎమ్మెల్యే విజయశ్రీ మేధోమథనంలో పాల్గొన్నారు. ముఖ్యంగా రాబోయే రోజుల్లో ఆరోగ్యం , నాణ్యమైన విద్య , ప్రజా సంక్షేమం మరియు భవిష్యత్ భారత నిర్మాణంలో స్థానిక సంస్థలు, శాసనసభ్యుల పాత్రపై ఆమె తన అమూల్యమైన విధివిధానాలను, అభిప్రాయాలను పంచుకున్నారు. నియోజకవర్గ స్థాయిలో తాము అమలు చేస్తున్న క్షేత్రస్థాయి వినూత్న కార్యక్రమాలను ఆమె జాతీయ సదస్సు దృష్టికి తీసుకెళ్లారు.
కూటమి ప్రభుత్వ మార్కుతో ముందుకు
రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు ఇస్తున్న ప్రాధాన్యతను, వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ఎలా అడుగులు వేస్తోందో ఈ సందర్భంగా ఆమె వివరించారు. ఎమ్మెల్యే విజయశ్రీ కి జాతీయ స్థాయిలో ఈ అరుదైన గుర్తింపు, గౌరవం దక్కడం పట్ల సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు సాదర శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# మహానాడును విజయవంతం చేయాలి

## యువతకు పిలుపునిచ్చిన యువత అధ్యక్షులు దుంబరి శ్యామ్ కుమార్

**అనంతగిరి, మే 26:జనసముద్రం**

అనంతగిరిలో రేపు నిర్వహించనున్న తెలుగు దేశం పార్టీ మహానాడును ఘనవిజయవంతం చేయాలని యువత అధ్యక్షులు దుంబరి శ్యామ్ కుమార్ పిలుపునిచ్చారు. పార్టీ అభివృద్ధి, రాష్ట్ర భవిష్యత్ దిశ, యువత పాత్రపై కీలక చర్చలు జరగనున్న ఈ మహానాడుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.
మంగళవారం అనంతగిరిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడిన దుంబరి శ్యామ్ కుమార్ మాట్లాడుతూ, తెలుగు దేశం పార్టీ ఎప్పుడూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తోందన్నారు. మహానాడు పార్టీకి ఒక పండుగలాంటిదని, ఇందులో తీసుకునే నిర్ణయాలు భవిష్యత్ రాజకీయాలకు మార్గదర్శకంగా



నిలుస్తాయని తెలిపారు.
ప్రస్తుతం యువత రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ఉపాధి అవకాశాలు, విద్యా రంగ పురోగతి కోసం యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మహానాడులో యువత సమస్యలు, రైతుల సంక్షేమం, మహిళా సాధికారత, రాష్ట్ర ఆర్థికాభివృద్ధిపై ప్రత్యేక చర్చలు జరగనున్నాయని తెలిపారు.
పార్టీ కార్యకర్తలు గ్రామ స్థాయి నుంచి ప్రజలను సమీకరించి మహానాడును విజయవంతం చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పాల్గొని పార్టీ ఐక్యతను చాటాలని కోరారు. మహానాడులో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నాయకులు పాల్గొని భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నారని చెప్పారు.
ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువజన కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు. మహానాడుకు భారీ స్థాయిలో ఏర్పాట్లు జరుగుతున్నాయని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని నిర్వాహకులు తెలిపారు.

# భీమడోలు గ్రామంలో మరమ్మత్తులు చేపట్టిన వాటర్ ఫిల్టర్ బెడ్ లను ప్రారంభించిన ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు

**భీమడోలు జన సముద్రం న్యూస్ ప్రతినిధి మే 26:**

గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛమైన త్రాగునీటి సదుపాయాల కల్పనకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న ఎమ్మెల్యే ధర్మరాజు
ఏలూరు జిల్లా భీమడోలు మండలం భీమడోలు గ్రామంలో రూ. 12 లక్షల వ్యయంతో మరమ్మతులు చేపట్టిన వాటర్ ఫిల్టర్ బెడ్‌ను మంగళవారం ఉదయం మండల కూటమి నాయకులతో కలిసి ఉంగుటూరు నియోజకవర్గ శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మరాజు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందించడమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ సహకారంతో, రాష్ట్రంలో త్రాగునీటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.
ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కృషి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రతి



గ్రామానికి సురక్షిత త్రాగునీరు అందించే దిశగా జల్ జీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా విస్తృతంగా పనులు చేపడుతున్నామన్నారు.
నియోజకవర్గంలోని గ్రామాల్లో ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం, పైప్‌లైన్ వ్యవస్థల ఏర్పాటు, వాటర్ ఫిల్టర్ బెడ్ల మరమ్మతులు, త్రాగునీటి సరఫరా మెరుగుదల వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు
ఈ కార్యక్రమంలో భీమడోలు మండల జనసేన, టీడీపీ, బీజేపీ మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు,



కూటమి నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# హరినాథ్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 26:**
టిడిపి నాయకుడునల్లగొండ సుబ్బారెడ్డి కుమారుడు హరినాథ్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం పలువురు సేవా కార్యక్రమాలు నిర్వహించా టిడిపి నాయకుడు, వైస్ ఎంపీపీ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వాటర్ కూలర్‌ను విరాళంగా అందజేశారు.
అలాగే అనాథాశ్రమంలో మహిళలకు చీరలు, దుప్పట్లు, పండ్లు పంపిణీ చేయగా, పురుషులకు పంచలు, దుప్పట్లు, పండ్లు అందజేశారు.
ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 బ్రహ్మయ్య, డాక్టర్ భవాని,టిడిపిమండలఅధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి,



బొబ్బిలి రాయుడు, ఆలూరు వెంకటసుబ్బయ్య, సుబ్బరాయుడు, ఎంవి రమణ,గజ్జల శ్రీనివాసరెడ్డి, రాజా,చెన్నయ్య, రోశయ్య, తదితరులు పాల్గొన్నారు.



హరినాథ్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

# హరినాథ్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో వాటర్ కూలర్ ప్రారంభం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ మే 26:**
టీడీపీ నాయకుడు నల్లగొండ హరినాథ్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఒంటిమిట్ట ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన వాటర్ కూలర్‌ను టీడీపీ రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం ఇన్చార్జి జగన్మోహన్ రాజు, ఇతర నాయకులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో జగన్మోహన్ రాజు, గజ్జల నరసింహారెడ్డి, జెడ్పీటీసీ అద్దలూరు ముద్దుకృష్ణారెడ్డి, బొబ్బిలి రాయుడు, బుజ్జీ ఈశ్వరయ్య, ఆలూరు



వెంకటసుబ్బయ్య, భాషా సుబ్బరాయుడు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఇతర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# దుర్గగుడి భక్తులకు మజ్జిగ పంపిణీ చేసిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను

**విజయవాడ జనసముద్రం ప్రతినిధి సురేష్**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్ఫూర్తితో సేవా కార్యక్రమాల్లో జన సైనికులు నిమగ్నం అవడం శుభపరిణామం అని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు. మంగళవారం విజయవాడ దుర్గగుడి ఆలయం ప్రాంగణం వద్ద జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు తో కలిసి ప్రారంభించారు. అనంతరం స్వయంగా భక్తులకు మజ్జిగను




అందించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు సేవ చేస్తూ, ప్రజా సమస్యలను పరిష్కరించే కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దడమే జనసేన పార్టీ లక్ష్యమని తెలిపారు. గత కొన్ని రోజులుగా నిర్విరామంగా బాడిత శంకర్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం భక్తులకు ఉచితంగా నిర్వహించడం శుభ పరిణామం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు మూర్తి, డాక్టర్ కొండవీటి సంతోష్ కృష్ణ, గాదిరెడ్డి అమ్ములు, కొంపల్లి అరుణ్ కుమార్ (నాని), దోమకొండ అశోక్, కమ్మిలి రంగా, సమతం సత్తిబాబు, బీసీ రాష్ట్ర నాయకులు కొమ్మువరపు భాను ప్రసాద్, రుద్ర శేఖర్ నాయుడు, శ్రీనివాస్ రావు, సోడిశెట్టి రాధా, హనుమంతు, వీర మహిళలు అచిత, పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగ సందర్భంగా గోవదకు పాల్పడవద్దు ఎస్ఐ బి.సాంబశివరావు



**పుల్లలచెరువు, మే 27 ( జన సముద్రం న్యూస్)**
రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకుని పుల్లలచెరువు మండల ముస్లిం పెద్దలతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సాంబశివరావు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మండలంలో ఎక్కడా గోవదకు పాల్పడకూడదని, చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పండుగ రోజుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముస్లిం పెద్దలు, కమిటీ సభ్యులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పోలీసుల సూచనలను పాటించాలని ఎస్ఐ సాంబశివరావు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాల ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# యదేచ్ఛగా అనధికార లేఔట్స్ పట్టించుకోని అధికారులు

**మొగల్తూరుమే 26 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**
పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలంలో యథేచ్ఛగా అనధికార లేఔట్స్ వెలుస్తున్నాయని, మంగళవారం స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీల పరిధిలో వ్యవసాయ భూములను ఎలాంటి అనుమతులు లేకుండా ప్లాట్లుగా విభజించి విక్రయాలు కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడంలేదని ఆరోపిస్తున్నారు.
మండలంలోని పలు గ్రామాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలను
పట్టించుకోకుండా రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు లేకుండానే లేఔట్స్ ఏర్పాటు చేస్తున్నారని సమాచారం. కొంతమంది



మధ్యవర్తులు ప్రజలను ఆకర్షించేందుకు తక్కువ ధరలకు ప్లాట్లు విక్రయిస్తూ మోసాలకు పాల్పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు.
అనధికార లేఔట్స్ కారణంగా భవిష్యత్తులో కొనుగోలుదారులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశముందని, ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించకుండా ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేయవద్దని పలువురు సూచిస్తున్నారు. రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించి అక్రమ లేఔట్స్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.
ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అనధికార లేఔట్స్‌ను అరికట్టి ప్రజలను మోసాల నుండి కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

# అక్రమ మట్టి తవ్వకాలపై వైయస్ఆర్‌సీపీ ఆగ్రహం

**- రామచంద్రుని చెరువు పరిశీలించిన నేతలు**
**- కలెక్టరేట్‌లో అధికారులకు ఫిర్యాదు.. కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ఆరోపణ**

**జనసముద్రంన్యూస్:అనపర్తి, కర్రిదుర్గారెడ్డి,మే:26**
తూర్పుగోదావరిజిల్లా అనపర్తి మండలం అనపర్తి గ్రామంలోని రామచంద్రుని చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయంటూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం మాజీ మంత్రి, తూర్పుగోదావరి జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు, రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, అనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి తదితర నాయకులు ముందుగా రామచంద్రుని చెరువును పరిశీలించారు. చెరువులో భారీ స్థాయిలో జరుగుతున్న తవ్వకాలను పరిశీలించిన అనంతరం “ఇది రీల్స్ కాదుడ రియల్” అంటూ ఎద్దేవా చేశారు.
అనంతరం రాజమహేంద్రవరం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి, అదనపు జిల్లా మెజిస్ట్రేట్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



అండదండలతో రామచంద్రుని చెరువులో నిబంధనలకు విరుద్ధంగా భారీ స్థాయిలో మట్టి తవ్వకాలు చేపట్టారని ఆరోపించారు. సాధారణంగా అనుమతించే మూడు మీటర్ల లోతు పరిమితిని పూర్తిగా ఉల్లంఘించి, దాదాపు 30 అడుగుల లోతు వరకు తవ్వకాలు జరిపారని తెలిపారు. ఈ అక్రమాల వెనుక కోట్లాది రూపాయల అవినీతి దాగి ఉందని విమర్శించారు.
అనపర్తి నియోజకవర్గంలోని పలు చెరువుల్లో కూడా ఇదే తరహా అక్రమ తవ్వకాలు కొనసాగుతున్నాయని నాయకులు పేర్కొన్నారు. వెంటనే సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు.

# వైఎస్ఆర్‌కు నివాళులర్పించి ప్రారంభమైన వైయస్ఆర్‌సీపీ ఎస్ఐఆర్ శిక్షణ కార్యక్రమం

## ఓటు హక్కు పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని నాయకుల పిలుపు

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,కర్రిదుర్గారెడ్డి, మే:26**
దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన “స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)” శిక్షణా కార్యక్రమం మంగళవారంబిక్కవోలుమండలం బలభద్రపురంలోని ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. బూత్ లెవెల్ ఏజెంట్లు, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులతో నిర్వహించిన ఈ సమావేశానికి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అధ్యక్షత వహించగా, తూర్పుగోదావరి జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు, రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతి బూత్ పరిధిలో ఓటర్ల జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఓటర్ల చేర్పులు, తొలగింపుల్లో ఎలాంటి అవకతవకలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా



ఉండాలని, ఏవైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే బూత్ లెవెల్ ఆఫీసర్లకు లిఖితపూర్వకంగా తెలియజేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రజాస్వామ్య పారదర్శకతను కాపాడటం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు.
జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు అందేలా బూత్ స్థాయి ప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. అనర్హులు లేదా డూప్లికేట్ ఓట్లను గుర్తించి నిబంధనల ప్రకారం తొలగించే ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.
జక్కంపూడి రాజా మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణలో బూత్ ఏజెంట్ల పాత్ర కీలకమని, పూర్తి పారదర్శకతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రతినిధులు ఎస్ఐఆర్ ప్రక్రియలో పాటించాల్సిన నిబంధనలు, సాంకేతిక అంశాలను ఏజెంట్లకు వివరించారు. గ్రామ, మండల స్థాయి నాయకులు బూత్ ఏజెంట్లకు అందించాల్సిన సహకారంపై అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి, డాక్టర్ గూడూరు శ్రీనివాస్, గుబ్బల తులసిరామ్‌కుమార్, తోట రామకృష్ణ, అద్దంకి ముక్తేశ్వరరావు, సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), వాసంశెట్టి పరమేశ్వరరావు, కృష్ణప్రియ, గుల్లా ఏడుకొండలు, నాగరాజ్ కుమార్ గౌడ్, బొడ్డు ముత్యాలరావు, నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే నాలుగు మండలాల పార్టీ కన్వీనర్లు, బూత్ కమిటీ అధ్యక్షులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యారు.



# యదేచ్ఛగా అనధికార లేఔట్స్ పట్టించుకోని అధికారులు

**మొగల్తూరు ,మే 26 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**
పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలంలో యథేచ్ఛగా అనధికార లేఔట్స్ వెలుస్తున్నాయని, మంగళవారం స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీల పరిధిలో వ్యవసాయ భూములను ఎలాంటి అనుమతులు లేకుండా ప్లాట్లుగా విభజించి విక్రయాలు కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడంలేదని ఆరోపిస్తున్నారు.
మండలంలోని పలు గ్రామాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు లేకుండానే లేఔట్స్ ఏర్పాటు చేస్తున్నారని సమాచారం. కొంతమంది మధ్యవర్తులు ప్రజలను ఆకర్షించేందుకు తక్కువ ధరలకు ప్లాట్లు విక్రయిస్తూ మోసాలకు పాల్పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు.
అనధికార లేఔట్స్ కారణంగా భవిష్యత్తులో కొనుగోలుదారులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశముందని, ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించకుండా ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేయవద్దని పలువురు సూచిస్తున్నారు. రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించి అక్రమ లేఔట్స్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.
ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అనధికార లేఔట్స్‌ను అరికట్టి ప్రజలను మోసాల నుండి కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

# పెండింగ్ కేసులను వేగవంతంగా పరిష్కరించాలి ఎస్పీ శ్రీనివాసరావు




**జన సముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, మే26, మెదక్ జిల్లా**
పెండింగ్ లో ఉన్న కేసులనలను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు సూచించారు. మంగళవారం చిన్న శంకరంపేట పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించి సూచనలు చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిత్యం నిర్వహించాలన్నారు.
విధుల్లో క్రమశిక్షణతో వ్యవహరించాలనిఅన్నారు . కేసుల దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు . శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రామాయంపేట సిఐ సైదా, సందీప్ రెడ్డి, ఎస్సై శివానందం, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# కుర్మేడ్ ఎక్స్ రోడ్‌లో చీకట్లు రాజ్యం

## విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో ప్రజలు అల్లాడుతున్నా పట్టించుకోని అధికారులు

**చింతపల్లి మే 26 : జనసముద్రం న్యూస్ ప్రతినిధి.**

చింతపల్లి మండలం కుర్మేడ్ ఎక్స్ రోడ్ ప్రాంత ప్రజలు విద్యుత్ సమస్యలతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నా విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం మాత్రం రోజురోజుకు మరింత బహిర్గతమవుతోంది. చిన్నపాటి వర్షం పడినా, స్వల్ప గాలి వీచినా గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోవడం నిత్యకృత్యంగా మారిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లో వోల్టేజ్ సమస్యతో ఫ్యాన్లు తిరగక, నీటి మోటార్లు పనిచేయక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.గత రెండు రోజులుగా మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో కరెంట్ పూర్తిగా నిలిచిపోవడంతో వ్యాపార సంస్థలు, దుకాణాలు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నాయి. వేసవి మండుటెండల్లో కరెంట్ లేక చిన్నపిల్లలు, వృద్ధులు ఉక్కపోతతో ఇబ్బందులు పడుతుంటే అధికారులు మాత్రం కార్యాలయాలకే పరిమితమయ్యారని స్థానికులు మండిపడుతున్నారు.




కుర్మేడ్ ఎక్స్ రోడ్ ప్రాంతాన్ని కోలుకులపల్లి సబ్ స్టేషన్ పరిధిలో ఉంచడం వల్లే ఈ సమస్యలు వస్తున్నాయని, వెంటనే మదనాపురం సబ్ స్టేషన్‌కు మార్చాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచి, పాడైపోయిన విద్యుత్ లైన్లను మార్చి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.ఈ విషయమై చింతపల్లి విద్యుత్ శాఖ ఏఈను వివరణ కోరగా, కుర్మేడ్ ఎక్స్ రోడ్‌కు ఉన్న 24 గంటల విద్యుత్ లైన్ కోలుకులపల్లి సబ్ స్టేషన్ నుంచే సరఫరా అవుతుందని, మదనాపురం సబ్ స్టేషన్‌కు మార్చడం సాధ్యం కాదని చేతులెత్తేశారు. అంతేకాకుండా మంగళవారం మధ్యాహ్నం నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోయిన విషయంపై తనకు ఎలాంటి సమాచారం లేదని చెప్పడం ప్రజలను విస్మయానికి గురి చేసింది.ప్రజలు గంటల తరబడి చీకట్లలో మగ్గుతున్నా అధికారులకు సమాచారం లేకపోవడం విద్యుత్ శాఖ పనితీరుకు అద్దం పడుతోందని స్థానికులు మండిపడుతున్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోని అధికారుల వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు, వెంటనే సమస్య పరిష్కరించకపోతే రోడ్డెక్కి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.




# గేదెల పెంపకాన్ని ప్రోత్సహించాలి:-డాక్టర్ లక్ష్మారెడ్డి




**జనసముద్రం న్యూస్ మే 26: డిండి :-**

గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ రంగంలో భాగంగా డైరీ ఫార్మ్ నెలకొల్పి ,పాల ఉత్పత్తులను పెంచాలని,తద్వారా గ్రామీణ రైతాంగానికి ఆర్థికంగా ప్రయోజనం కలుగుతుందని, తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక శాఖ రిటైర్డ్ డైరెక్టర్ ప్రస్తుత (ఎస్ఐ డిఎస్) డైరీ హైదరాబాద్ కన్సల్టెంట్ డాక్టర్ వంగాల లక్ష్మారెడ్డి అన్నారు.మంగళవారం నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని గోనకొల్లు గ్రామ రైతు లోకసాని వెంకటరెడ్డి నిర్వహిస్తున్న డైరీ ఫార్మ్ ను సందర్శించి,నిర్వాహకులకు తగిన సూచనలు,సలహాలను ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడ్డ ప్రాంతమైన డిండి మండలంలో ఇంత పెద్ద ఎత్తున 100 గేదెలతో హర్యానా ముర్రా జాతి డైరీ ఫార్మ్‌లను నిర్వహిస్తూ,పాల ఉత్పత్తిని కల్పిస్తూ ప్రజలకు ఉపాధి కల్పిస్తూ,రోజుకు 675 లీటర్ల పాలను సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు.శాస్త్రీయ నూతన పద్ధతితో నిర్వహిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో గల నిరుద్యోగ యువకులకు లోకసాని వెంకటరెడ్డి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు.ఈ డైరీలోని ఒక్కొక్క గేదె రోజుకు 7 నుండి 8 లీటర్లతో ఘననీయమైన పాల ఉత్పత్తి జరుగుతున్నట్లు గుర్తించారు.ఇంత పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న ఔత్సాహికుడు వెంకటరెడ్డికి (ఎస్ఐడిఎస్)డైరీ మరియు ప్రభుత్వ సహకారంతో,గ్రామీణ ప్రాంతాలలో డైరీ ఫార్మ్ నిర్వహిస్తున్న రైతులకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహకాలు అందించాలని,అందించడానికి తగిన సిఫారసులు చేస్తానని ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.ఆధునిక పద్ధతిలో గ్రామీణ ప్రాంతాలలో పాడి పరిశ్రమను నిర్వహించడానికి నిరుద్యోగ యువకులు, గ్రామీణయువకులుముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక వెటర్నరీ డాక్టర్ వెంకటేశ్వర్లు,గోపాలమిత్ర మహేష్ ,రైతులు లోకసాని జయపాల్ రెడ్డి,వంగాల శేఖర్ రెడ్డి,దుబ్బ రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వీరనారాయణపూర్‌లో పాడి రైతుకు భారీ నష్టం




**- వరి కొయ్యలకు నిప్పు పెట్టొద్దు పర్యావరణం,**
**- పశుసంపదకు తీవ్ర నష్టం**

**ఎల్కతుర్తి, మే 26(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వీరనారాయణపురం గ్రామంలో వరి కొయ్యలకు నిప్పు పెట్టడం వల్ల పర్యావరణానికి, రైతులకు, పశుసంపదకు తీవ్ర నష్టం కలుగుతుందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. పొలాల్లో మిగిలిన వరి కొయ్యలను కాల్చడం వల్ల భూమి సారాన్ని పెంచే సూక్ష్మజీవులు నశించి, నేల ఉరుకుదనం తగ్గిపోతుందని తెలిపారు.అదేవిధంగా కొయ్యలను కాల్చినప్పుడు వెలువడే పొగ కారణంగా గాలి కాలుష్యం పెరిగి ప్రజలకు శ్వాస సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. మంటలు అదుపు తప్పితే పక్కనే ఉన్న పశుగ్రాసం, చెట్లు, విద్యుత్ స్తంభాలు మరియు ఇతర ఆస్తులు దగ్ధమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని హెచ్చరించారు.ఈ రోజు వీరనారాయణపూర్ గ్రామంలో జరిగిన ఘటనలో పాడి రైతు నార్లగిరి రవీందర్‌కు చెందిన పశుగ్రాసం పూర్తిగా కాలి బూడిద కావడం తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఈ ఘటన రైతుల్లో ఆందోళన కలిగించింది.

రైతులు వరి కొయ్యలను కాల్చకుండా ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించి పర్యావరణాన్ని, పశుసంపదను కాపాడాలని గ్రామ పెద్దలు, వ్యవసాయ నిపుణులు సూచించారు.

# గోదావరి పుష్కరాల నిర్వహణకు సమాయత్తం,

## దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు,



**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి**
**సిరిపురం మధుకర్ మే 26, 2026:**

2027 గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సమాయత్తం అవుతుందని దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు తెలిపారు. మంగళవారం సరస్వతి పుష్కరాల 6వ రోజు సందర్భంగా కాళేశ్వరం విచ్చేసిన మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, జగిత్యాల, పెద్దపల్లి కలెక్టర్లతో కలిసి మెగా విశ్రాంతి భవనంలో సమావేశం నిర్వహించారు. సరస్వతి ఆది, అంత్య పుష్కరాల సందర్భంగా భక్తులకు కల్పించిన సౌకర్యాలను, మ్యూజియంను పరిశీలించారు. ఈ సందర్భంగా దేవాదాయ కమిషనర్ హనుమంతరావు, మాట్లాడుతూ రాబోయే గోదావరి పుష్కరాల నిర్వహణకు ప్రభుత్వం సుమారు 1 వేయి కోట్ల రూపాయల నిధులు విడుదల చేసేందుకు సిద్ధంగా ఉందని, సరస్వతి పుష్కరాల సందర్భంగా ఎదురైన లోటుపాట్లను గుర్తించి, గోదావరి పుష్కరాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతాల జిల్లాల కలెక్టర్లతో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. పుష్కరాలకు భారీ



సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున పారిశుధ్యం, త్రాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్, విద్యుత్ సరఫరా, వీఐపీ, వివిఐపిలు పర్యటనలకు ఏర్పాట్లు, ఇతర అంశాలపై జిల్లాల వారీగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ గోదావరి నదిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయం దర్శించుకుని హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సమావేశంలో నిజామాబాద్, నిర్మల్ జిల్లాల అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram